# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 27 | ఆగష్టు | 2023 | పేజీలు : 13







# నేడు అమిత్ షా రాక

**-ఖమ్మంలో భారీ బహిరంగ సభ**
**-ముస్తాబైన ఖమ్మం నగరం**
**-పర్యటన, బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, సీపి**



**ఖమ్మం, ఆగష్టు 26(మనం బ్యూరో) :** కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేడు ఖమ్మం రానున్నారు. ఢిల్లీ నుండి నేరుగా విజయవాడకు చేరుకుంటారు. అక్కడ నుండి ప్రత్యేకమైన హెలికాప్టర్‌లో ఖమ్మం చేరుకుంటారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభలో అమిత్‌షా పాల్గొని ప్రసంగిస్తారు. ఆ తర్వాత బిజెపి నేతలతో సమావేశమవుతారు. అమిత్ షా రాక సందర్భంగా ఖమ్మం ముస్తాబైంది. నగరమంతా తోరణాలు, ప్లెక్సీలు, హోరింగ్‌లతో అలంకరించారు. లక్ష మంది జనాన్ని సమీకరించనున్నట్లు జిల్లా బిజెపి నేతలు తెలిపారు.

**పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, సీపి**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, సీఆర్పీఎఫ్ కమాండెంట్ ధరమ్ వీర్ జాఖర్ లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో కేంద్ర హోంమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. సంబంధిత అధికారులు పర్యటన పూర్తయ్యేవరకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు, అన్ని సదుపాయాల అంబులెన్స్, ఫైర్ ఇంజన్, కావాల్సిన వాహనాలు స్పేర్ తో సహా సిద్ధం చేయాలన్నారు. పటిష్ట కార్యాచరణ చేసి, అమలు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సహా సన్నద్ధం అవ్వాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ఏ.సీ. బోస్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. బి. మాలతి, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటి సంరక్షించాలి

## కలెక్టర్ గౌతమ్, ఎంఎల్‌సి తాతా మధు



**ఖమ్మం, ఆగస్టు 26(ఖమ్మం బ్యూరో):** భావితరాలకు ఆహ్లాదకరమైన జీవన విధానం అందించే దిశగా మనమంతా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు, ముదిగొండ మండలం వెంకటాపురం, ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల అర్బన్ పార్క్, కైకొండాయిగూడెం ఇండస్ట్రియల్ కాలనీల్లో కలెక్టర్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలలో భాగంగా ప్రభుత్వం ఒకేరోజు రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటేందుకు వృక్షార్చన కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో 5.60 లక్షల మొక్కలు నాటుతున్నామని అన్నారు. మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణ చాలా ముఖ్యమని,మొక్కల సంరక్షణ బాధ్యతను అధికారులతో స్థానికులు కూడా తీసుకోవాలన్నారు. మన భవిష్యత్తు తరాలు జీవనం కొనసాగించేందుకు అభివృద్ధి సంపదతో పాటు మంచి వాతావరణం, కలుషిత రహిత పర్యావరణం అందించడం చాలా ముఖ్యమని , చెట్ల ద్వారా ప్రాణవాయువు లభిస్తుందని, నేడు పెద్దఎత్తున మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తే భవిష్యత్తులో చెట్లుగా ఎదిగి పర్యావరణ సమతుల్యతకు దోహదం చేస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యత రక్షించడానికి పచ్చదనం పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కు హరితహారం కార్యక్రమం చేపట్టి పెద్దఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణ చేస్తుందని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు, సంపద వనాల క్రింద పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమే కాదని, ఇది ప్రజలు, మనందరి కార్యక్రమమని ఆయన అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం, మంచి 2లో..

# మణిపూర్ హింస రాజ్య ప్రేరేపితమే

**మణిపూర్ను చీల్చేందుకు బిజెపి యత్నం**
**భిన్నత్వంలో ఏకత్వాన్ని రక్షించుకోవాలి**
**సిసిఏ సదస్సులో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శి అనీరాజా**



**ఖమ్మం, ఆగష్టు 26(మనం బ్యూరో):** మణిపూర్లో హింస జాతుల మధ్య, తెగల మధ్య జరిగింది కాదని రాజ్య హింస అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రేరేపితమే మణిపూర్ హింస అని ఎన్ఎఫ్ఎస్ఐడబ్ల్యూ జాతీయ ప్రధాన కార్యదర్శి అనీరాజా తెలిపారు. మణిపూర్ను చీల్చే కుట్రలో భాగంగానే హింస ప్రేరేపితమైందని ఆమె తెలిపారు. ప్రత్యామ్నాయ పౌర సమాజం ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో మణిపూర్ మంటలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. డాక్టర్ ఎంఎఫ్ గోపినాథ్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో అనీరాజా మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రం భయానికంగా తయారైందని ఇందుకు కారణం ప్రభుత్వం చెబుతున్నట్లు జాతుల మధ్య కాదన్నారు. మే మూడు నుంచి ఆరు వరకు మణిపూర్లో హింస జరిగితే ఎన్ఎఫ్ఐడబ్ల్యూ బృందం జూన్ 28న మణిపూర్లో పర్యటించిందన్నారు. అనేక శిబిరాలను, ఆసుపత్రులను, హింస జరిగిన ప్రాంతాలను సందర్శించామని, అక్కడి అధికారులను కలిశామని ముఖ్యమంత్రిని కలిసేందుకు ప్రయత్నించిన అవకాశం లభించ లేదన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మొట్టమొదటిగా వెళ్లిన మాకు అనేక విషయాలు అక్కడి స్థానికులు తెలియజేశారన్నారు. కుకీలకు చెందిన విద్యార్థులు కొండ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని విద్యా, వైద్య సౌకర్యాలను కల్పించాలని 15 వేల మంది ఆందోళనను నిర్వహించారని, తమ నిరసనను తెలియజేశారని అనీరాజా తెలిపారు. వృత్తి నైపుణ్యాల అభివృద్ధితో పాటు ఇతర నిధులను 85 శాతం మైతేయి తెగలు నివసిస్తున్న ప్రాంతాలలో ఖర్చు చేయడాన్ని కుకీ విద్యార్థులు తప్పు పట్టారని ఆమె తెలిపారు. వారందరూ నిరసన అనంతరం చాందస్సూరక్కు వెళ్తుండగా సంఘపరివార్ శక్తులుగా మాదిరిగా వ్యవహరించే 2లో..

# ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ ప్రియాంక



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 26 (మనంప్రతినిధి) :** ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం టేకులపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రం 158, 159, 160 మరియు 161లలో జరుగుతున్న ప్రత్యేక క్యాంపులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా నంబర్లు వేయించాలని చెప్పారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా 26వ తేదీ శని, 27వ తేదీ ఆదివారాల్లో జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తన ఓటును పరిశీలన చేసుకోవాలని చెప్పారు. జాబితా పరిశీలన తదుపరి ఏమైనా తప్పులుంటే నిర్ణిత ఫారాలల్లో సవరణలు, మార్పులు, చేర్పులకు దరఖాస్తులు చేసుకునే విధంగా ఓటర్లు కు అవగాహన కల్పించాలని బూతు స్థాయి అధికారులను ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. చనిపోయిన ఓటరు వివరాలు సేకరించి విచారణ తదుపరి నోటీసులు జారీ చేసిన తదుపరి మాత్రమే తొలగించాలని సూచించారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఓటరు నమోదుకు క్షేత్రస్థాయిలో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం టేకులపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలో జరుగుతున్న మన ఊరు – మన బడి పనులను తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం అపరిశుభ్రంగా ఉందని పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో ముకాముఖీ అయిన కలెక్టర్ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని, విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మన ఊరు మన బడి పధకంలో బాగంగా ఈ పాఠశాలకు డైనింగ్ హాలు మంజూరు చేశామని త్వరలో డైనింగ్ హాలు నిర్మాణం పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరబాబు, తహసీల్దార్ కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆకుపచ్చ తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం...

## మొక్కలు నాటిన ఎంపీపీ రేగా కాళిక..



**కరకగూడెం, ఆగస్టు 26 (మనం న్యూస్):** తెలంగాణ ఏర్పడిన తర్వాత హరితహారం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ కోట్లాది మొక్కలను నాటిస్తున్నారని కరకగూడెం మండల ఎంపీపీ రేగా కాళిక తెలిపారు.శనివారం కరకగూడెం మండలంలోని ఒక్కరోజు కోటి మొక్కలు నాటే హరితహారం కార్యక్రమాల్లో భాగంగా పలు చోట్ల అటవీ ఆధికారులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. హరితహారంలో భాగంగా కేటాయించిన మొక్కలను నాటించడమే కాక సంరక్షించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.హరితహారానికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అప్పుడప్పుడు కోటి వృక్షోత్సవం,కోటి వృక్షార్చన,ఒక్కరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నరని,హరితహారం కార్యక్రమాల్లో పచ్చదాన్ని చేయడంలో అటవీ అధికారుల పాత్ర గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కొమరం విశ్వనాథం,ఊకే రామనాథం,ఉప సర్పంచు రావుల రవి,ఫారెస్టు అధికారి శ్రీనివాసు,ఈజీఎస్ ఎపిఓ శ్రీను,బీఆర్ఎస్ మండల నాయకులు రేగా సత్యనారాయణ,గుడ్ల రంజిత్ కుమార్, కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోలో బూర్గంపహాడ్ మండల వాసి



**బూర్గంపహాడ్, ఆగస్టు 26 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామానికి చెందిన డి రాము అనే యువకుడు ఇస్రోలో సైంటిస్ట్ గా ఉద్యోగం సాధించాడు. ఇటీవల చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో అందులో పని చేస్తున్న ప్రతి ఒక్కరిని దేశ ప్రజలు అభినందించారు. ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారతదేశంలో దేశ పౌరుడిగా సారపాక గ్రామానికి చెందిన యువకుడు ఉండటం గర్వకారణమని స్థానికులు పేర్కొన్నారు. రాము తండ్రి రాజు విద్యుత్ శాఖలో సీనియర్ లైన్మెన్ గా భద్రాచలం సీనియర్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు. చంద్రయాన్3 విజయంలో రాము ఉండడాన్ని ఈ ప్రాంత వాసులు ఎంతో గర్వ పడుతున్నారు. డి రాము 10వ తరగతి వరకు ప్రగతి స్కూల్లో, ఇంటర్మీడియట్ నారాయణ కాలేజీ విజయవాడలో, బీటెక్ భరత్ ఇంజనీరింగ్ కాలేజీ హైదరాబాద్, మల్లారెడ్డి విద్యా సంస్థలలో పిహెచ్డి చేసి ఇస్రోలో సైంటిస్ట్ గా ఉద్యోగం సంపాదించారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

జీవన ప్రమాణాలు అందించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీఓ విద్యాచందన, ఏడి మైన్స్ సంజయ్, ఎల్డిఎం శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, ఎంపిపిలు బెల్లం ఉమ, సామినేని ప్రసాద్, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, ఎంపిడివోలు రవీందర్ రెడ్డి, అశోక్ కుమార్, తహశీల్దార్లు రామకృష్ణ, రామారావు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ హింస రాజ్య ప్రేరేపితమే

(మొదటి పేజీ తరువాయి)



అలంబై తెంగోలు, మైతేయి లూపిన్ అనే సంస్థలకు చెందిన బాధ్యులు విద్యార్థులపై దాడి చేశారన్నారు. అంతకు ముందే ఇంపాల్లోని చర్చిలను ధ్వంసం చేశారని హైకోర్టు తీర్పుపైన వారు ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేశారని అందుకే విద్యార్థులపై దాడి జరిగిందన్నారు. ఇది అనుకోకుండా జరిగింది కాదని విద్యార్థులపై దాడి జరిగిన కొన్ని సెకన్లలోనే ఇంపాల్తో పాటు కుకీలు నివసిస్తున్న అనేక ప్రాంతాలలో కాల్పులు, లూటీలు, దహనకాండ ప్రారంభమైందన్నారు. మే మూడు నుంచి ఆరవ తేదీ వరకు నిరంతరంగా దాడులు, మానభంగాలు, అమానవీయ ఘటనలు జరిగాయని ఈ నాలుగు రోజులు ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పోలీసుల నుంచి ఆయుధ దుకాణాల నుంచి ఆయుధాలను ఎత్తుకెళ్లి హత్యలు, దోపిడీలు చేస్తుంటే ప్రభుత్వం మౌనపాత్ర పోషించిందని అనీరాజా ఆరోపించారు. గోద్రా అల్లర్ల సమయంలో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ కూడా ఇదే రీతిన వ్యవహరించారని కానీ అప్పటి ప్రధాని వాజ్పేయి నువ్వు రాజధర్మాన్ని వదిలేశావని హెచ్చరించారని కానీ ఇప్పుడు బిజెపి ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి కూడా రాజధర్మాన్ని పాటించడం లేదన్నారు. మణిపూర్లో శవాలు దుర్గంధం వెదజల్లుతున్నాయని అనేక మంది మృతుల బంధువులు కడపటి చూపుకు నోచుకోలేదని చివరి అంత్యక్రియలకు కూడా జరగలేదని ఆమె ఆరోపించారు. అమితా పర్యటన తర్వాతనే మణిపూర్ రాజ్య హింస ప్రారంభమైందన్నారు. కుకీ, నాగ, మైతేయి ఏరియాలుగా మణిపూర్ను విభజించి పాలించాలని చూస్తున్నారన్నారు. కుకీ ప్రాంతాన్ని అస్సాం రైఫిల్స్కు అప్పగించారని మైతేయి ప్రాంతాలను వేరే వర్గాలకు అప్పగించారని ఇదంతా మణిపూర్ ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. హిందుత్వ శక్తులు ఈ దేశ రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున్నారని ప్రజాస్వామ్య మూలస్తంభాలను కూలదోయాలని ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. పార్లమెంటు కార్యనిర్వాహక వర్గం, న్యాయశాఖ, సమాచార రంగాన్ని ధ్వంసం చేస్తున్నారని అనీరాజా ఆరోపించారు. నూతన చట్టాలను తీసుకు వచ్చి దేశ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని వారే చట్టాలు తీసుకు వచ్చి చివరకు ఆచట్టాన్నే తప్పుపట్టి శిక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని అనీరాజా తెలిపారు. దేశద్రోహులు పాలిస్తున్న ఈ సమయంలోప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలి. కొన్ని కుటుంబాల కోసం బిజెపి పాలన సాగుతుందని, దీనిని అరికట్టేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. భవిష్యత్ భారతాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని అనీరాజా పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావ్లె, మణిపూర్కు చెందిన సామాజిక వేత్త, అధ్యాపకురాలు కిమ్కోవా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఓరుగంటి శేషగిరిరావు, ప్రముఖ వైద్యులు భారవి, బవి రమణారావు, అఫ్రోజ్ సమీనా, పౌర సమాజం బాధ్యులు కాకి భాస్కర్, రవిమారుత్, దేవిరెడ్డి విజయ్, క్రాంతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విలేకర్లు కావలెను
కావాల్సిన మండలాలు
ఖమ్మం జిల్లా: తల్లాడ, వేంసూరు, పెనుబల్లి, కొణిజర్ల, చింతకాని, రఘునాథపాలెం,కామేపల్లి, ఖమ్మం టౌన్,గాంధీచౌక్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, కూసుమంచి రూరల్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: కొత్తగూడెం ఆర్మీ, కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం సింగరేణి, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, పాల్వంచ, పాల్వంచ రూరల్, ములకలపల్లి, అశ్వాపురం, చండ్రుగొండ, అశ్వారావుపేట రూరల్,టేకులపల్లి, గుండాల, దుమ్ముగూడెం, భద్రాచలంటౌన్, ఇల్లందు రూరల్, మణుగూరు రూరల్
మహబూబాబాద్ జిల్లా: నర్సింహులపేట, కొత్తగూడ, గంగారం, సిరోలు, ఇనుగుర్తి
రెండు తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న
మనం దిన పత్రిక
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లాల్లో పని చేసేందుకు విలేకర్లు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది
వివరాలకు సంప్రదించండి:
నామా పురుషోత్తం
బ్యూరో చీఫ్, మనం దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా
9866645218
ఎస్.శివమూర్తి
భద్రాద్రికొత్తగూడెం స్టాఫర్
సెల్: 89195 19355
టి.రాము
మహబూబాబాద్ స్టాఫర్
సెల్: 9959057105

# ఇల్లందు సాటిలైట్ మినీ బస్ డిపోకు వీడిన గ్రహణం

## 28న ఇల్లందు సాటిలైట్ మినీ డిపో ప్రారంభం : ఎంఎల్ఏ



**ఇల్లందు, ఆగస్టు 25 (మనం న్యూస్) :** ఇల్లందు కొత్త బస్టాండ్ ను ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలుగా ఇల్లందు బస్సు డిపో కోసం ఎదురుచూసిన ప్రజల కల నెరవేరబోతుంది .ఈ నెల 28న ఇల్లెందు బస్ డిపో ప్రారంభత్సవ కార్యక్రమం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతులమీదుగానిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే హరిప్రియ స్పష్టం చేశారు.శుక్రవారం ఆమె ఇల్లందు బస్సు డిపోను సందర్శించి ప్రారంభోత్సవానికి తగు ఏర్పాటు చేయాల్సిందిగాఅధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అక్కడి పనులను పరిశీలించి తగు సలహాలుసూచనలుచేశారు .ఈనెల 28 నుంచి ఇల్లందు బస్సు డిపోలో 24 బస్సులు అందుబాటులో ఉండనట్లు అక్కడ ఆర్టీసీ అధికారులు ఆమె వివరించారు. కొత్తగూడెం డిపో నుంచి 14 ఖమ్మం డిపో నుంచి పది బస్సులు కేటాయిస్తున్నట్లు అధికారులువివరించారు.సుమారు 100 మంది వరకు డ్రైవర్లు కండక్టర్లు గ్యారేజీ సిబ్బంది ఇతర అధికారులు ఇల్లందులో పనిచేయునట్లు ఎమ్మెల్యే కి వారు తెలిపారు.ఇక మీదట రాత్రుల్లో బస్సు లేదనే బెంగ ఇల్లందు ప్రజలకు అవసరం ఉండబోతున్నారు.ఇల్లందు కేంద్రంగా బస్ డిపో రానున్న దృష్ట్యా ఇక్కడ ప్రజలు బస్ డిపోను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రజల ఆకాంక్ష మేరకు ఇల్లందు బస్సు డిపో ప్రారంభోత్సవం జరగనున్న సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు సర్పంచ్లు ఎంపీటీసీలు కౌన్సిలర్లు పూర్వ ప్రముఖులు హాజరుకావాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, కొత్తగూడెం డిపో మేనేజర్ వెంకటేశ్వరావు, ఇల్లందు మండల జడ్పిటిసి ఉమాదేవి, ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్చూరు వెంకటేశ్వర్ రావు,11వార్డ్ కౌన్సిలర్ జెకె శీను, 2 వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, 4 వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ అజాం, 6 వార్డ్ కౌన్సిలర్ తోట లలిత శారద,12వార్డ్ కౌన్సిలర్ సిలివేరి అనిత, 13వ వార్డు కౌన్సిలర్ కడగంచి పద్మ, 14వార్డ్ కౌన్సిలర్ సంద బిందు, 15 వార్డ్ కౌన్సిలర్ చీమల సుజాత, 16వార్డ్ కౌన్సిలర్ గిన్నారపు రజిత,24 వార్డ్ కౌన్సిలర్ వాంగుడోత్ తార, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, ఇల్లందు పట్టణ ఇంచార్జ్. సుధీర్ తోతల ఇల్లందు మండల ఇంచార్జ్ యల్లమద్ది రవి, డిసిసిబి డైరెక్టర్ జనం కోటేశ్వరరావు, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు పివి కృష్ణారావు, అబ్దుల్ నబి, కామేపల్లి మండల అధ్యక్షుడు ధనియాకుల హనుమంతరావు, బయ్యారం మండల అధ్యక్షుడు బొమ్మెరి వరప్రసాద్, జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నాయకులు గిన్నారపు రవి, సంద ప్రవీణ్, ఎర్ర ఈశ్వర్, కడగంచి వీరస్వామి, ఉప సర్పంచ్ తాండ్రా నాగరాజు. గంద్రతి చంద్రావతి, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఆర్టీసీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారులపై అట్రాసిటి కేసులు నమోదు చేయాలి

## పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఆదివాసి మహిళలు



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 26(మనం న్యూస్ ):** అశ్వారావుపేట మండలం వాగోడ్డుగూడెం గ్రామ ఆదివాసి మహిళలు తమని ఫారెస్ట్ అధికారులు రేంజర్ గారు అనేక ఇబ్బందులు గురి చేస్తూ ఉద్దేశపూర్వకంగానే తమ భూముల నుంచి తమను ఖాళీ చేయాలని బలవంతంగా ఖాళీ చేయాలని చూస్తున్నారని,అలాగే పంట చేను లో కంప విత్తనాలు పోస్తు,పంటను నాశనం చేయాలని చూస్తున్నారని,ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ కులం పేరుతో దూషిస్తూ,కొడుతూ ఎక్కడ పడితే అక్కడ ముడుతు చిన్న చూపు చూస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి మీద స్థానిక పోలీస్ స్టేషన్లో నిన్న రాత్రి ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళ్తే వాగొడ్డు గూడెం గ్రామం ఆదివాసీలకు విషయంలో చట్ట ప్రకారంగా సర్వే చేసి హక్కుల నిర్ధారించాలని గౌరవ హైకోర్టు వారు ఉత్తర్వులు విలువరించి ఉన్నారు అయితే వారిని కాళీ చేయాలని కరుణాకర్ చారి మరియు పోలీసులు సహకారంతో ఉద్దేశపూర్వకంగానే వాస్తవ సాగులో ఉన్న కూడా పంటలు వేయకుండా హక్కులు నిర్ధారణ జరగ కుండానే కాలి చేయాలని చూస్తున్నారని,పంటలలో కంప విత్తనాలు వేస్తున్నారని అడిగితే కొట్టి తిట్టి ఖాళీ చేయటానికి చూస్తున్నారని,మహిళల మీద చిన్న చూపు చూస్తూ ఎక్కడ పడితే అక్కడ ముడుతు తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని కనీసం కోర్టు ఉత్తర్వులను గౌరవించడం లేదని అదే కాకుండా నోటీసులు కూడా ఇవ్వకుండా ఉన్న స్థాయి అధికారులు అనుమతి లేకుండా కాళీ చేయడం రాజ్యాంగ ఉల్లంగానే అని తక్షణమే రేంజర్ మరియు వారి సిబ్బంది మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్లో మహిళలు ఫిర్యాదు చేయడం జరిగింది వారి మీద ఫిర్యాదు చేయలేని పక్షంలో పెద్ద ఎత్తున హైవేని సిబ్బందిని చేస్తామని పోలీస్ స్టేషన్ ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా స్థానిక సిఐ రేంజర్ నీ కోర్టు ఉత్తర్వులు చెల్లవు,,అని అలాగే చట్ట ప్రకారంగా ఆదివాసీలను భూమిలో నుంచి ఖాళీ చేయాలని చేస్తాం,అటవీ భూమి మీద ఆదివాసులకు హక్కు లేదు అని రాసి సంతకం పెట్టమంటే మేము అస్సలు పెట్టాము అని కానీ భూమిలోకి వెల్లోధు అని చెప్పి అందరినీ బయపెట్టెరని వారు ఆరోపించారు.. ఇప్పటికైనా రాజ్యాంగాన్ని కోర్టులను చట్టాలను గౌరవించి ఏజెన్సీ ప్రాంతంలో అధికారులు చట్ట ప్రకారంగా పనిచేయాలని వారు కోరారు.మహిళలు కొర్స సునీత,సరియం వీరమ్మ,కోరి తిరుపతమ్మ, కొర్సా సావిత్రి, కోర్సా వెంకటేష్, కుంజా పార్వతి తదితరులు ఉన్నారు.

# ఘనంగా మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



**దమ్మపేట, ఆగష్టు 26(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఆంకంపాలెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విశ్వమాత నోబెల్ శాంతి బహుమతి గ్రహీత భారత రత్న మదర్ థెరీసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అభాగ్యులు అనాధలు కుష్ఠ రోగులకు మిషనరీస్ ఆఫ్ చారిటీ ద్వారా విస్తృత సేవలు అందించారని ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న కు అక్షర సాక్షం థెరీసా అన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం తోలెం వెంకటేశ్వర్లు వార్డెన్ సౌజన్య ఉపాధ్యాయులు శ్రీనివాసరావు శ్యామల నాగేంద్రమ్మ వీరభద్రమ్ రవి శ్రీను గోపాలరావు లత వాణి దేవి రజని సత్యవతి రమేష్ కుమారి ఎ తదితరులు పాల్గొన్నారు ...

# కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్‌గా డాక్టర్ జి. రవి




**ఇల్లందు, ఆగస్టు 26 (మనం న్యూస్) :** ఇల్లందు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవి శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్టీ సెల్ చైర్మన్ గా ఇల్లందు నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ .జి .రవి ని నియమించిన టీపీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్య నాయక్. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు , ఎమ్మెల్యే ( భద్రాచలం), టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పోదెం వీరయ్య నియామక పత్రాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇట్టి బృహత్తరమైన బాధ్యతను అప్పజెప్పిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కి, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యే (భద్రాచలం) పొడెం వీరయ్య కి, టీపీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా త్వరలోనే జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఎస్టీ సెల్ మండల కమిటీలు ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వారు తెలిపారు.....

# ఆలయ నిర్మాణానికి జెడ్పీటిసి దంపతుల ఆర్థిక సహాయం



**బూర్గంపహాడ్, ఆగష్టు 26 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ పంచాయతీ లో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణం కొరకు 50 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత-రామకొండారెడ్డి దంపతులు, ఈ కార్యక్రమం లో గుజ్జుల వెంకటేశ్వర రెడ్డి, ఇటుకూరి కోటయ్య, ఇటుకూరి చిన్న అప్పారావు, నన్నపనేని నరేష్, తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల ధర్నా



**దమ్మపేట, ఆగష్టు 26(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల ధర్నా నిర్వహించారు శనివారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్స్ ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు మండల కన్వీనర్ కొప్పుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆశ వర్కర్స్ కు కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పారితోషకం లేని అదనపు పనులను ఆశ వర్కర్స్ తో చేయించరాదని 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల టిఆర్సి ఏరి ఎల్స వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ మండల అధ్యక్షులు నెల్లూరు సునీత ఎం శారద జి రజిని ఎం వరలక్ష్మి కె సుజాత బి ప్రమీల ఎస్ మనీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొలిక పోగుశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం

## మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి



**బూర్గంపహాడ్, ఆగస్టు 26 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ధనలక్ష్మి దంపతులు ఆర్థిక సహకారం అందజేశారు. శనివారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు 50 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ శ్రేయస్సు కోరి తలపెట్టిన అమ్మవారి ఆలయ నిర్మాణం నిర్విఘ్నంగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆకాంక్షించారు.ఆలయ నిర్మాణంలో తాను కూడా భాగస్వామి కావటం సంతోషంగా ఉందని అన్నారు.అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎటుకూరి చిన్న అప్పారావు, గుజ్జుల వెంకటేశ్వర్ రెడ్డి, ఎటుకూరి కోటయ్య, నన్నపనేని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడబ్ల్యూఆర్‌జెసి కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపాల్ బి జాను నాయక్



**దమ్మపేట, ఆగష్టు 26(మనం న్యూస్) :** దమ్మపేట టిటియూడబ్ల్యూ యు ఆర్ జెసి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం నందు ప్రవేశం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులకు ఈనెల 28-08 2023 సోమవారం రోజున స్థానిక గురుకుల కళాశాల ఖీఖీగ్ఖిఖఇ-ఇఉ ఆ్ఖి ౄఅఱ్కఉ ఖీఅ నందు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. జాను నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రవేశం కొరకు వచ్చే అభ్యర్థులు మార్చి 2023 సంవత్సరం జరిగిన ఖీఖిఇ పరీక్ష నందు పాసైన విద్యార్థులు మినిమం 7.00 పాయింట్స్ పొంది ఇంగ్లీష్ మీడియం చదివి ఉండాలి మరియు కౌన్సిలింగ్ వచ్చే విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకొని 28-08- 2023 ఉదయం 10:00 గంటలకు జరిగే స్పాట్ కౌన్సిలింగ్ హాజరు కాగలరని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. 9398897705,94407674166281516486, నెంబర్లను సంప్రదించ వచ్చని ఆయన తెలియజేశారు

## ప్రగతి విద్యానికేతన్‌లో ఉత్సాహంగా ఎల్లో కలర్స్ డే వేడుకలు



**బూర్గంపహాడ్ ఆగస్టు 26 (మనంన్యూస్ ) :** పసుపు అనేది సూర్యునికి సంబంధించిన రంగు. ఇది ఆశావాదం, శక్తి, ఆనందం, ఆనందం మరియు స్నేహాన్ని సూచిస్తుంది.ఇది తెలివి తేటలకు కూడా నిలబడగలదు దీనికి విరుద్ధంగా, పసుపు అసూయ, ద్రోహం, అనారోగ్యం ప్రమాదాన్ని సూచిస్తుంది ఇది ఆహారంతో బలంగా సంబంధం కలిగి ఉంటుంది, తరచుగా ఉత్సాహ భరితమైన భావాలను రేకెత్తిస్తుంది అని ప్రగతి విద్యానికేతన్ పాఠశాల కరెస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మా రెడ్డి అన్నారు.శనివారం స్థానిక సారపాక ప్రగతి స్కూల్ లో జరిగిన ఎల్లో కలర్స్ డే వేడుకలను విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఉదయం 10 గంటలకు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎల్లో కలర్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అంతా పసుపు రంగు దుస్తులు ధరించారు. తదుపరి విద్యార్థిని విద్యార్థులు రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా తలసీమియా, సికిల్ సెల్ రక్తహీనత నిర్ధారణ పరీక్షలు

**భద్రాచలం ,ఆగస్టు 26( మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రత్యేకంగా గిరిజనులలో పుట్టుకతో వచ్చు తలసీమియా,సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి ఎక్కువగ ఉన్నదని,ఆ వ్యాధితో బాధపడుతున్న జీవితాంతం వ్యాధి తీవ్రతను బట్టి రక్తం నెలకు మూడు నెల్లలకు, ఆరు నెల్లలకు ఒకసారి రక్తం ఎక్కించ వలసిన ఆవశ్యకత ఉన్నది. కావున ఈ వ్యాధి నివారణ, చికిత్స కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం వారు ఎలక్ట్రోపెర్సిస్ అను ప్రత్యక పరికరము,పద్ధతి ద్వారా ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయు కార్యక్రమం భద్రాచలం రక్తనిధి కేంద్రంలో చేపట్టినది.ఈ కార్యక్రమంను శ్రీ మహంతి సిద్ధార్థ ఐటీసీ యూనిట్ హెడ్ ని ప్రారంభించి ,ఈ సదుపాయమును ప్రజలందరు ఉపయోగించు కోగలరని కోరినారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కో ఆర్డినేటర్ డాక్టర్ కాంతారావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు ,రాష్ట్ర గవర్నర్ తమిళ సాయి సౌందరరాజన్ సూచనల మేరకు ఐటిసి పిఎస్డి వారు 5లక్షల రూపాయల వ్యయం తో ఈ వ్యాధి నిర్ధారణ పరికరాలు అందచేసినారు.వీటి ద్వారా గిరిజన ప్రాంతంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని తెలుపుతూ, వారు అందించిన సహాయమునకు మహంతి సిద్ధార్థ వారికీ ధన్యవాదాలు తెలిపినారు.వై.సూర్యనారాయణచంగలరావ.దేసప్ప,వి. కామేశ్వర రావు, డా.వై భాను ప్రసాద్,జి. రాజారెడ్డి, రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.




# ప్రకృతి ప్రేమికుడు 'డైరెక్టర్ ఫైనాన్స్ పర్సనల్ ఎన్ బలరాం'

**- 135 మొక్కలను స్వయంగా నాటిన సింగరేణి డైరక్టర్ పర్సనల్ ఫైనాన్స్ ఎన్.బలరాం**

**- తెలంగాణకు హరితహారం భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపులో భాగంగా మొక్కలు నాటిన సింగరేణి డైరక్టర్లు**





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 26 ( మనంప్రతినిధి):** అందనంత ఎత్తు హోదాలో ఉన్నప్పటికీ, సామాన్యంగా అందరికి అందుబాటులో ఉండడం ఆయన నైజం. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్నదే ఆయన ఆలోచన, ఆయన నిరంతర శ్రామికుడు, ప్రకృతి ప్రేమికుడు, తాను వచ్చిన మూలాలను మర్చిపోకుండా, తన గుణాన్ని వందల వేల మందికి పంచుతూ, అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న, సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పర్సనల్ ఎన్ బలరాం, భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం పథకంలో భాగంగా సింగరేణి సంస్థ తరపున శనివారం ఫైనాన్స్ డైరెక్టర్ బలరాం స్వయంగా 135 మొక్కలను నాటి ప్రకృతిపై తన ప్రేమను చాటుకున్నారు. డైరెక్టర్ బలరాం ఇప్పటికే స్వయంగా మట్టిని తవ్వే పనిముట్లను పట్టుకుని ఇప్పటికే వేలాది మొక్కలను సింగరేణి వ్యాప్తంగా నాటిన ఘనత ఆయనది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షవ మేరకు నిర్వహించబడే కోటి వృక్షార్చన (కోటి మొక్కలు-ఒకే రోజు) కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ డైరక్టర్ పర్సనల్ ఫైనాన్స్ ఎన్.బలరాం ఉత్సాహంగా పాల్గొని అయన స్వయంగా 135 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎన్.బలరాం మాట్లాడుతూ, తెలంగాణ సిఎం కే చంద్రశేఖరరావు మానస పుత్రిక అయినటువంటి తెలంగాణకు హరితహారంలో భాగంగా మనకున్న 22 శాతం అడవులని 33 శాతం పెంచాలని, అలాగే భావి తరాలకు కూడా మంచి వాతావరణాన్ని అందించాలనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. అదే విధంగా సింగరేణిలో కూడా పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రతీ అడుగు పచ్చదనం అనే నినాదంతో సమీప గ్రామాలలో, మైన్స్ల మరియు డిపార్ట్మెంట్లలో అలాగే ఓబి డంప్ లలో మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యం పాటిస్తున్నామని అన్నారు. హరితహారం మరియు గ్రీన్ ఇండియాలో భాగంగా సింగరేణి సంస్థ తెలంగాణ ఆవిర్భావం తరువాత ఇప్పటి వరకు గత ఎనిమిది సంవత్సరాల నుండి 6 కోట్ల మొక్కలు నాటుకుంటున్నామని తెలియజేశారు. దీని వలన సమాజంలోని ప్రతీ ఒక్కరికీ భాగస్వాములను చేయడం వలన పర్యావరణంపై అవగాహన పెరిగి భావి తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని అదే విధంగా ఓజోన్ పొరను పరిరక్షించు కోవచ్చని అన్నారు. మొదటి నుండి కూడా సింగరేణి సంస్థ పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ చూపి మొక్కలు నాటడం వల్ల అడవులను పెంచే కార్యక్రమంలో సింగరేణి సంస్థ కృషి మరువలేనిదని బలరాం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు గెస్ట్ హౌస్లో నూతనంగా ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ కి సమాంతరంగా 135 మొక్కలను సింగరేణి సంస్థ డైరక్టర్ పర్సనల్ అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం, ఐఆర్ఎస్ ఒక్కరే నాటారు. ఇప్పటి వరకు ఎన్.బలరాం 15,933 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరక్టర్ పి అండ్ పి జి.వేంకటేశ్వర రెడ్డితో పాటు ఏజిఎం(ఫారెస్ట్) డబ్ల్యూ వివేక్ బాబు, ఎస్ఓ టు డైరక్టర్ పా ఎస్.వరప్రసాదరావు, ఫారెస్ట్ ఆఫీసర్ బి కళ్యాణ్, సెక్యూరిటీ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## మాకు రక్షణ కల్పించండి...

**భద్రాచలం, ఆగస్టు 26( మనం న్యూస్):** పట్టణంలోని కొర్రాజులగుట్ట ప్రాంతానికి చెందిన కొండసాని నారీమణి అనే మహిళ తనకు ప్రాణ హాని ఉందని, మాకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు .ఈమేరకు శనివారం భద్రాచలంలో తన ఇద్దరు కూతుళ్లు జ్యోతి,స్వాతిలతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 30 ఏళ్లుగా తాను ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకుని జీవిస్తున్నానని, కరెంట్ మీటరు, ఆధార్,రేషన్, ప్రభుత్వ నల్లా అన్నీ ఉన్నాయని వివరించారు. ఇటీవలే ఇల్లు దెబ్బతింటే బాగు చేసుకుంటుండగా గడ్డం చిట్టెమ్మ ఆమె కుమారులు, ఇతర కుటుంబ సభ్యులు కలిసి మాపై దాడి చేశారన్నారు. దీనిపై పోలీసు కేసు కూడా పెట్టామని, వారిని అరెస్ట్ చేశారని వివరించారు. కానీ తర్వాత నిత్యం మమ్మల్ని వెంటాడుతున్నారని, వేధిస్తున్నారని, మాపై దుష్ప్రచారాలు చేస్తున్నారని కన్నీరుమున్నీరయ్యారు. అటువంటి వారి నుంచి మాకు ప్రాణ హాని ఉన్నందున రక్షణ కల్పించాలని ఆమె పోలీసులను కోరారు.



## సరోజిని వృద్ధా ఆశ్రమం లో అన్న ప్రసాద వితరణ

**భద్రాచలం, ఆగస్టు 26 (మనం న్యూస్):** భద్రాచలంలో ఉన్న సరోజినీ వృద్ధాశ్రమం నందు ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు పర్యావరణ ప్రేమికులు లయన్ డా: గోళ్ళ భూపతి రావు కుమారుడు డా. గోళ్ళ.వరుణ్ కుమార్, కుమార్తె స్వప్న కెనడా, మనుమరాళ్లు జ్యోషిక, తరుణికలు వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులతో కొంత సమయం గడిపి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకొని స్వయంగా భోజనం వారికి అందచేశారు.అంతే కాకుండా ఆశ్రమంలో గులాబీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డా:వరుణ్ కుమార్ మాట్లాడుతూ మా నాన్న లాగే నేను కూడా భద్రాచలంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, సరోజినీ వృద్ధా ఆశ్రమంకు కూడా నాసహాయ సహకారాలు తప్పక అందిస్తానని తెలియ చేసారు. వీరితో పాటు గ్రీన్ భద్రాద్రి గౌరవ అధ్యక్షులు గోళ్ళ భూపతి రావు పాల్గొన్నారు.

## భారతరత్న మదర్ తెరిసా 114వ జయంతి




**భద్రాచలం, ఆగస్టు 26( మనం న్యూస్ ):** భారతరత్న మదర్ తెరిసా 114 జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని కహల్ ట్రైబల్ బాలల ఆశ్రమం నందు అన్నదానము, 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి మాట్లాడుతూ మదర్ తెరిసా చేసిన సేవలను కొనియాడుతూ మాట్లాడారు .ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు ప్రోగ్రాం చైర్మన్ ముదిగొండ రామారావు ,బోనాల సూర్యనారాయణ ,బిల్లీ పెల్లి రంగారెడ్డి, ఉమా శంకర్ నాయుడు, దాట్ల శ్రీనివాసరాజు,పంజా సునీల్ కాంత్ ,కోణాల జయరాజు, పి రవికుమార్, నరసింహ చారి ,రామలింగేశ్వరరావు ,సంస్థ నిర్వాహకులు వేణు పాల్గొన్నారు.

## హరితహారం లో తెలంగాణ దేశానికే ఆదర్శం

### మొక్కలు నాటిన జెడ్పీటిసి



**ఆళ్లపల్లి ఆగస్టు 26 (మనం న్యూస్):** ఒక్క రోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో జెడ్పిటిసి కొమరం హనుమంతు, మక్కోడు సర్పంచ్ కొమరం శంకర్ బాబు ,మొక్కలను నాటే కార్యక్రమం లో భాగంగా మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పచ్చదనమే ప్రధాన లక్ష్యంగా హరిత హారానికి పెద్దపిట వేసి కొన్ని వేల కోట్లను మొక్కలను నాటించి ఎటుచూసినా పచ్చదనం కనిపించేలా చర్య చేపట్టిన ప్రభుత్వం బిఆర్ఎస్ అని వారు అన్నారు. మొక్కలను నాటడంలోనూ వాటిని సంరక్షించుకోవడంలోనూ ఫారెస్ట్ అధికారులు ది ప్రత్యేక చాలా గొప్పదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మర్కోడు కార్యదర్శి నాగరాజు, టి ఏ భద్రం, ఫీల్ అసిస్టెంట్ రాములు, పారెస్ట్ అధికారులు, టీచర్స్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 26 (మనం ప్రతినిధి) :** సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో, కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు శనివారం ఉదయం గంటలకు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించిన మరియు ఊబకాయానికి, కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సును నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం డి రజాక్ హాజరయ్యారు. ఈ ఉచిత మెడికల్ క్యాంప్ లో సింగరేణి రుద్రంపూర్ హాస్పిటల్ డాక్టర్ జేత్రాం స్టాఫ్ నర్స్ ఎండి నజీమా బేగం మరియు వారి బృందం వారిచే మెడికల్ కాంప్ కు హాజరుయిన 120 మందికి చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి మందులను అందిచారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎం. డి రజాక్, సీనియర్ పి.ఓ. ఎం. శ్రావణ్ కుమార్, ఫిట్ సెక్రటరీ సిహెచ్.నాగరాజు, వీరభద్రయ్య ఎం.పీ.ఓ, చంద్రుగొండ మండల్, ధరావత్.పార్వతి, తిప్పనపల్లి సర్పంచ్, ఎస్.కె.రంజాన్, వార్డ్ మెంబర్, సి.హెచ్.శివ, పంచాయతీ సెక్రెటరీ, డాక్టర్ రాకేష్, గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్, చంద్రుగొండ మండల్ మరియు కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్ మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

## అమిత్ షా భద్రాచలం పర్యటనకు భద్రతా ఏర్పాట్లు – ఎస్పీ డాక్టర్ వినీత్ జీ

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 26 (మనం ప్రతినిధి) :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా భద్రాచలం సీతారామచంద్ర స్వామి దర్శనానికి నేడు విచ్చేయుచున్న సందర్భంగా అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు. సెక్టార్ల వారిగా అధికారులను కేటాయించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అధికారులందరితో భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు సూచనలు చేశారు.

## మద్దుకూరు గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం..

.– లారీని ఢీ కొట్టిన ఆటో....

– ఇద్దరు వ్యక్తులు మృతి...



**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 26 ( మనం న్యూస్ ):** మద్దుకూరు గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది.. గ్రామస్థులు, పోలీసులు, కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం మద్దుకూరు గ్రామ శివారులో ఉదయం ఏడు గంటల సమయంలో కొత్తగూడెం వైపు జామాయిల్ లోడుతో వస్తున్న లారీని విఎం బంజర వైపు వెళ్తున్న ఆటో ఎదురుగా వెళ్లి బలంగా ఢీకొట్టడంతో లారీ ముందు భాగంలోకి ఆటో చొచ్చుకెళ్ళింది. దీంతో ఆటోలో ఉన్న జూలూరుపాడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ దర్గాఅలీ(23), డెకరేషన్ పనులు చేసే వట్టికొండ గోపి(22), అక్కడికక్కడే మృతి చెందారు. ఆటో పూర్తిగా లారీ వైపు వెళ్లి బలంగా ఢీకొట్టడంతో ప్రమాదం తీవ్రంగా జరిగింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అన్నపరెడ్డిపల్లి, చంద్రుగొండ, ఎస్సైలు సయ్యద్ షాహినా, మాచినేని రవి, లారీ ముందు భాగంలో ఇరుక్కున్న ఆటోను బయటికి తీసేందుకు తీవ్రంగా శ్రమించారు. అనంతరం మృతదేహాలను బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆటోను రోడ్డు పక్కకు జరిపి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అన్నపురెడ్డిపల్లి ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన స్థలాన్ని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాసరావు సందర్శించారు.

## ఏఐటీయూసీ పోరాటంతో మినీ అంగన్వాడి కేంద్రాలు అప్ గ్రేడ్

### – జిల్లా కలెక్టర్ ప్రియాంకని కలిసి కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 26 (మనంప్రతినిధి) :** మినీ అంగన్వాడీ సెంటర్స్ ను మెయిన్ సెంటర్ గా అప్ గ్రేడ్ చెసినందుకు గాను ఏఐటీయూసీ అద్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రియాంకకి , పిడి లేనినాని కలిసి స్వీట్లు అందచేసి కృతజతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాల్వంచ లో విజయోత్సవ సభ జరిగింది. ఈ సభలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, అనేక ఏళ్లుగా మినీ అంగన్వాడీలుగా ఆయా, టీచర్ గా రెండు రకాలగా పనిచేస్తూ వెట్టి చాకిరీ ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో 2016 నుంచి రాష్టం లో పాదయాత్రలు చేసి ప్రభుత్వం అధికారులు దృష్టికి తీసుకవెళ్లటం సీఎంతోపాటు, మంత్రులు, కమిషనర్లను కలిసామని తెలిపారు . కేంద్ర మంత్రి స్మృతి ఇరానిని కలిసి మెయిన్ సెంటర్ గా మార్చు చెయ్యాలని, ఏఐటీయూసీ చేసిన పోరాటం వలన తెలంగాణ ప్రభుత్వం మంత్రి సత్యవతి రాథోడ్ కృషితో శ్రావణమాస శుక్రవారం కెసిఆర్ మినీ అంగన్వాడీ సెంటర్స్ మైన్ సెంటర్స్ గా ప్రమోట్ చేయటం పట్ల మినీ టీచర్స్ తరుపున కృతజతలు తెలియ పర్చుతున్నామని అన్నారు. సీఎం అంగన్వాడీలు చేస్తున్న పనిని దృష్టిలో పెట్టుకుని అంగన్వాడీలను రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ, అంగన్వాడీ టీచర్ హెల్పర్లకు రిటైర్మెంట్ బెన్ఫిట్ 10లక్షలు అడిగితే, ప్రభుత్వం లక్ష రూపాయలు ప్రకటించటం అవమానపరచడమేనని అన్నారు , తక్షణం బెనిఫిట్స్ 10 లక్షలు . పెన్షన్ 10వేలు , పిఎఫ్ ఇన్సూరెన్స్ , హెల్త్ కార్డు , ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గొనె మణి , ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ , భూక్యా లలిత, కోరేం శ్రీలత , సునీత , వసంత , దేవి , అనిత , విమల , తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థులకు 'బేసిక్ లైఫ్ సపోర్ట్' శిక్షణ





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 26 (మనం ప్రతినిధి) :** ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్త గూడెం గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ వైద్య విద్యార్థినీ,విద్యార్థులకు శనివారం 'బేసిక్ లైఫ్ సపోర్ట్ ' లో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎమర్జెన్సీ మరియు క్రిటికల్ కేర్ సూపర్ స్పెషలిటీ వైద్య నిపుణులు, మరియు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ మోటూరు ధరణీంద్ర మరియు క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ షకూర్ గుండెపోటు మరియు ఇతర అత్యవసర వ్యాధులు సంభవించినప్పుడు రోగిని హాస్పిటల్ కు తరలించే ముందు అత్యవసరంగా చేయవలసిన వైద్యపరమైన విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మరియు 'మానిక్విన్' పై శిక్షణ ఇచ్చారు.ఇటువంటి శిక్షణ పొందిన వారు అత్యవసర సమయంలో వైద్యం అందుబాటులో లేని వారికి ఫస్ట్ ఎయిడ్ ఇవ్వడం ద్వారా ఎంతో విలువైన ప్రాణాలు కాపాడవచ్చని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ సీనియర్ జనరల్ మేనేజర్ కోనేరు కోటేశ్వరరావు మాట్లడుతూ, సామాజిక బాధ్యతగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. పోతినేని రమేష్ బాబు సంకల్పం మేరకు ఇప్పటి వరకు ఒక లక్షకు పైగా విద్యార్థులు,డాక్టర్లు,పారా మెడికల్ సిబ్బంది,పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇచ్చామని ఈ ప్రాంతంలో ప్రజా సంఘాలు,సేవా సంఘాల ఆధ్వర్యంలో ఎవరికైనా ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని,శిక్షణ అవసరం అయిన వారు 9848172652 నంబర్ నందు సంప్రదించవచ్చని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.ఎల్.లక్ష్మణరావు మాట్లాడుతూ,స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ కాలేజ్ లో ఉన్న 180 మంది వైద్య విద్యా విద్యార్థులకు బేసిక్ మరియు అడ్వాన్స్డ్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్ లో శిక్షణ ఇచ్చినందుకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్.అల్లూరి నాగరాజు,మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు మరియు ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కు ఒంటరితనం శాపం కారాదు

## –జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 26 (మనం ప్రతినిధి) :** సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి వారికి తగిన ప్రేమ సంరక్షణ మరియు గౌరవం ఇవ్వడం మన బాధ్యత అని ల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం పెన్షనర్స్ భవన్, రాంనగర్, కొత్తగూడెంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.పాపయ్య అధ్యక్షతన జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. సిటిజన్స్ వారి యొక్క శేష జీవితాన్ని ఆహ్లాదకరంగ గడపాలని అందుకు ఒంటరితనాన్ని జయించాలని తద్వారా మానసికంగ దృఢంగ ఉంటారని న్యాయమూర్తి తెలిపారు. మదర్ తెరిసా జయంతి సందర్భంగ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం కార్యక్రమం ను ప్రారంభించారు. వృద్ధాప్యం శాపం కాదని దైవ సందర్శన, పుస్తక పఠనం ద్వారా మానసిక పరిపుష్టిని పెంపొందించుకోవాలని తెలిపారు. వృద్ధులు తమ జ్ఞానం మరియు అనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి కుమారులు పైన ఉంటుందని, వారి పోషణను చూడకుండా నిరాధారణకు గురి చేసినట్లయితే సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం ఆర్డీవో కోర్టులో దరఖాస్తును ఇవ్వడం ద్వారా




సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ మలిదశలో వారు కోరుకునేది చిన్న పలకరింపు మరియు ఆత్మీయత అని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ కు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రావైలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, సీనియర్ న్యాయవాది లక్కినేని సత్య నారాయణ, టి ఎస్ జి ఆర్ ఈ ఏ జిల్లా అధ్యక్షులు ఏ.పాపయ్య , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ,నాగ స్రవంతి, వెస్లీ, ప్రసాద్ రావు, ఏం.కోటేశ్వరరావు , కేశవరావు, భానుమతి, శేషగిరిరావు, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటి 31వ వార్షిక సాధారణ సర్వ సభ్య సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 26 (మనం ప్రతినిధి):** సింగరేణి హెడ్డాఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ 31వ వార్షిక సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనరల్




మేనేజర్ (ఎడ్యుకేషన్) వేంకటేశ్వరరావు సభ్యులందరికి ఆహ్వానం పలుకుతూ, ఎడ్యుకేషన్ సొసైటి యొక్క వివరాలను కార్యక్రమాలను సొసైటీ ఆధ్వర్యం లో నడిచే 3 కాలేజీలు, 9 స్కూళ్లకు సంబంధించిన వివరాలను సభ్యులకు తెలయజేశారు. ఈ సమావేశంలో ఎజెండాలోని వివిద అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో సంస్థ డైరక్టర్లు సింగరేణి ఎడ్యుకేషన్ కు సంబంధించి వివిధ సూచనలను చేసారు. ఈ సమావేశంలో సింగరేణి సంస్థ డైరక్టర్ పర్సనల్ , ఫైనాన్స్ ఎన్.బలరాం, డైరక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ, డైరక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్, డైరక్టర్ పి పి జి.వేంకటేశ్వర రెడ్డిలతో పాటు జిఎం(సిపిపి) జక్కం రమేష్, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బారావు, జిఎం(సివిల్) కే.సూర్యనారాయణ, జిఎం(ఎడ్యుకేషన్)ఎన్.వేంకటేశ్వర రావు, జిఎం(సివిల్) ఎస్టిపిపి పాలాటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్. కంపనీ సెక్రటరీ కే.సునీతా దేవి, ఏజిఎం(పర్సనల్) బెనెడిక్ట్ నికోలస్, ప్రిన్సిపల్ లు సిహెచ్.శారద, సంధ్యారాణి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అమిత్ షా పర్యటన రద్దు : ఎస్ఐ రాజ్ కుమార్



**బూర్గంపహాడ్, ఆగస్టు 26 (మనం న్యూస్):** కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా పర్యటన రద్దు నేపథ్యంలో యధావిధిగా వారపు సంత, వ్యాపార సంస్థలు కొనసాగుతాయని బూర్గంపాడు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. సారపాక గ్రామం లో ఆదివారం కేంద్రమంత్రి హోం శాఖ మంత్రివర్యులు పర్యటన రద్దయిన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారపు సంత నిర్వహణ, వ్యాపార సంస్థల నిర్వహణ యధావిధిగా కొనసాగించవచ్చని ఎస్ఐ తెలిపారు. మండల ప్రజలు ఎప్పటికప్పుడు పోలీసు శాఖ అందిస్తున్న సమాచారాన్ని అందుకొని సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఖమ్మం లో జరిగే రైతు రణభేరిని విజయవంతం చేయండి

## రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ, జిహెచ్ఎంసి కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి

**మధిర, ఆగస్ట్26(మనం న్యూస్):** మధిర బీజేపీ కార్యాలయంలో బీజేపీ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గం లో ప్రతి పోలింగ్ బూత్ నుండి బీజేపీ కార్యకర్తలను, అభిమానులను, ఎక్కువ సంఖ్యలో బహిరంగ సభకు తీసుకోని రావాలి అని శక్తి కేంద్ర ఇంచార్జ్ లు అందరు, మీ పోలింగ్ బూత్ లలో జన సమీకరణ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, నియోజకవర్గ పాలక్ మరియు ప్రభారీలు పాపన్న,వెంకటనారాయణ రెడ్డి,దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరువమాళ్ళపల్లి విజయరాజు,జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, అధికారప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ ,మాన్ కి బాత్ జిల్లా కన్వీనర్



మర్శకట్ల స్వర్ణకర్, మండల ఉపాధ్యక్షులు పెరుమాళ్ళపల్లి మోహనరావు,ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, యువమోర్చ అధ్యక్షులు కుక్కల రాము, సుమంత్, రవిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపు గుంతలు

## ప్రమాదానికి గురవుతున్న వాహన దారులు

**బూర్గంపహాడ్, ఆగస్టు 26 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఐటిసి క్రాస్ రోడ్డు సమీపంలోని సందేళ్ల రామాపురం వెళ్ళు మార్గ సమీపంలో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఈ గొంతులో అనునిత్యం వాహనదారులు కిందపడుతున్నారు. శనివారం 7:20 గంటల సమయంలో మూడు ద్విచక్ర వాహన దారులు



క్రింద పడ్డారు. ఓ మహిళ కాలికి బలమైన గాయం కూడా తగిలింది. సంబంధిత ఆర్అండ్బి అధికారులు ఈ గుంతలకు మరమ్మతులు చేపట్టాలని వాహదారులు కోరుతున్నారు.

# హరిత తెలంగాణ కోసం నిరంతరం శ్రమిద్దాం

## ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్

**తిరుమలాయపాలెం, ఆగస్టు 27 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా మండల పరిధిలోని కొక్కిరేణీ, తిరుమలాయపాలెం గ్రామాల్లో ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మొక్కలను నాటారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రామానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హరితహారంలో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం అద్భుతమైనది కొనియాడారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ గారు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారనీ. హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడింది. సకాలంలో వర్షాలు పడుతుండటంతో ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారన్నారు. ఇదంతా సీఎం కేసీఆర్ గారి వల్లే సాధ్యం



అయింది. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7 శాతం గ్రీనరీ పెరిగింది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలి అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపిట రాజేశ్వరి, ఎంపీటీసీలు, సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్ఐ

**కరకగూడెం, ఆగస్టు 26 (మనం న్యూస్):** కరకగూడెం మండల పరిధిలోని అంబేద్కర్ సెంటర్ బట్టుపల్లి ప్రధాన కూడలిలో ఆటో డ్రైవర్లకు ప్రజలకు రోడ్డు భద్రతపై ఎస్సై రాజా రామ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల నివారించడానికి ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ వాహన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని నడుపుతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. వాహనదారునికి జైలు శిక్ష పడుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీటు సాధించిన వంశీని అభినందించిన డాక్టర్ లక్కినేని రఘు

.ఆర్థిక సహాయం అందజేత...

**కల్లూరు టౌన్, ఆగస్ట్ 26(మనం న్యూస్) :** కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ శాంతినగర్ నందు వార్డ్ మెంబర్ కొత్తపల్లి వెంకటి, దేవమణి దంపతుల కుమారుడు వంశీ నీట్ లో 431మార్కులు సాధించి జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీ లో ఎంబిబిఎస్ సీట్ సాధించినారు. వంశీ ని రైతుబంధు మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు



అభినందించినారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్కినేని రఘు స్వీట్ తినిపించి ఎంబిబిఎస్ కోర్స్ విజయవంతం గా పూర్తిచేసి ఉన్నతమైన విద్యను అభ్యసించి సమాజానికి గొప్ప సేవ చేసే విధంగా ఎదిగి పేదవారికి అండగా నిలవాలని కొరారు. ఉన్నతమైన ఆశయాలతో , దేవుని ఆశీస్సులతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు పవిత్రోత్సవం



**ఎర్రుపాలెం, ఆగస్ట్26(మనం న్యూస్)**: శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు శనివారాన్ని పురస్కరించుకొని భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సంవత్సర కాలంలో స్వామివారికి నిర్వహించు నిత్యక్రియల్లో భాగంగా ప్రతి సంవత్సరం పవిత్రోత్సవములు నిర్వహించబడును. ఇట్టి పవిత్ర ఉత్సవములలో భాగంగా శనివారం ఉదయం 11:10 గంటలకు వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల రామచంద్రమూర్తి చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి యాగశాల ప్రవేశం, గణపతి పూజ, కలశస్థాపన, ప్రధాన దేవత ఆహ్వానములు, అనుష్టానములు, ఆదివాసములు వంటి కైంకర్యములతో పవిత్రోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు విజయ దేవశర్మ, వేద పండితులు, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కె. విజయ కుమారి, అర్చకులు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ తెరిసా జయంతి వేడుకలు



**ఎర్రుపాలెం, ఆగస్టు 26 ( మనం న్యూస్)**:ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం బాలాజీ భవన్ వృద్ధాశ్రమం నందు కిండ్లే రూరల్ వెల్ఫేర్ సొసైటీ వారు వారు మదర్ తెరిసా జయంతిని పురస్కరించుకొని శనివారం నిర్వహించారు . సొసైటీ అధ్యక్షురాలు వి అనూష, మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలతో అలంకరించారు. వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అని చాటి చెప్పిన మానవతా మూర్తి ,భారతరత్న, అన్నారు.పేదలకు అనాధలకు మదర్ తెరిసా చేసిన సేవలు గురించి కొన్నాడారు పేదలు వృద్ధులు ఆమె చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు ఈ కార్యక్రమంలో అనాధాశ్రమం మేనేజర్ కర్నాటి శ్రీనివాస్ రెడ్డి,గుర్రాల వెంకట రామిరెడ్డి సొసైటీ సభ్యులు పుల్లా రెడ్డి, సత్యనారాయణ ,రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీకాంతమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే



**కారేపల్లి రూరల్, ఆగస్ట్26 (మనం న్యూస్) :** సింగరేణి మండల సీనియర్ జర్నలిస్టు అనంతారపు వెంకటాచారి మాతృమూర్తి అనంతారపు లక్ష్మీకాంతమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని ప్రశాంతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం సింగరేణి మండల పర్యటనలో ఉన్న వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ విషయం తెలుసుకొని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీకాంతమ్మను ప రామర్షించారు. ప్రశాంతి ఆస్పత్రి వైద్యులు సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ కేసోజు భరత్ బాబుతో మాట్లాడి మెరుగైన చికిత్సను అందించాలని సూచించారు. జర్నలిస్టు అనంతారపు వెంకటాచారితో మాట్లాడిన ఎమ్మెల్యే లక్ష్మీకాంతమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## మధర్ థెరిసాకి ఘన నివాళులు



**మధిర,ఆగస్ట్26(మనం న్యూస్)**: శ్రీనిధి పాఠశాలలో మధర్ థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంజన్ బాబు మాట్లాడుతూ ఎక్కడో యుగోస్లేవియాలో పుట్టి భారత దేశానికి ఉపాధ్యాయురాలుగా వచ్చి కోల్కత్తా మురికివాడల్లోని అభాగ్యుల జీవితాల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిసా అని, తోటివారికి సాయం చేయడానికి తన వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసి, కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయమందించి అమ్మగా మారిందని, భారతీయులతో 'అమ్మ'అని పిలిపించుకున్న మహోన్నత వ్యక్తి అని, విద్యార్థులు కూడా అలాంటి సేవ భావాన్ని అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చందు మరియు వెంకట్ నారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పులిగుండాల ప్రాజెక్టు కట్టపై మొక్కలు నాటిన సండ్ర

**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 26 ( మనం న్యూస్ )** :భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రామానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టించింది. పెనుబల్లి మండలం, బ్రాహ్మలకుంట పరిధిలోని పులిగుండాల ప్రాజెక్టు కట్ట పై అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొని మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం అద్భుతమైనది అని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కొనియాడారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడింది. సకాలంలో వర్షాలు పడుతుండటంతో ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నారన్నారు. ఇదంతా సీఎం కేసీఆర్ వల్లే సాధ్యం అయింది. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో 7.7 శాతం గ్రీనరీ పెరిగింది. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి పర్యావరణానికి పాటుపడాలి అని ఎమ్మెల్యే సండ్ర



వెంకటవీరయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ మంజుల, ఎఫ్ ఆర్ ఓ అరవింద్, ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, జడ్పీటీసీ చెక్కిలాల మోహనరావు, బి.ఆర్.యస్ మండల అధ్యక్షులు కనకాల వెంకటరావు, సర్పంచులు ద్వాలి, కిరణ్ రెడ్డి, అశోక్, ఎంపీటీసీ కానగల సురేష్ బాబు, నాయకులూ జోనల్ అధ్యక్షులు గువ్వల వెంకట రెడ్డి క్షత్రియ, కాకా సీతారాములు, ప్రసాద్ తదితరులున్నారు.



## వివాహానికి ఎంఎల్ఏ సండ్ర హాజరు

**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 26 ( మనం న్యూస్)**: ఖమ్మం జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావు మనుమడు, హర్షవర్ధన్ - సాహితి దంపతుల కుమారుడు నామకరణ వేడుకజంగారెడ్డిగూడెంలోని ఎస్ వి అర్ ఫంక్షన్ హాల్ యందు జరుగగా ఈ కార్యక్రమనికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్రా వెంకట వీరయ్య హాజరైనారు. వీరితోపాటు జెడ్పీటీసీ కూసంపూడి రామారావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సీనియర్ నాయకులు శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, ఆత్మ చైర్మన్ వనమా వాసు, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, కొత్తూరు ప్రభాకర్ రావు పసుమర్రు చందర్రావు, కొప్పుల అప్పారావు, గోగులమూడి బాలాజీ రెడ్డి, అద్దంకి అనిల్, రతికంటి సత్యనారయణ, గుండు ఉమ తదితులున్నారు.

## జ్యేష్ట లక్ష్మణ్‌రావుకు సండ్ర నివాళి

**సత్తుపల్లి టౌన్, ఆగష్టు 26 ( మనం న్యూస్ )** :సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన సత్తుపల్లి ది లారీ అండ్ టిప్పర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు జ్యేష్ఠ లక్ష్మణరావు ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాజరై నివాళులర్పిచారు. జేష్ఠ లక్ష్మణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి , ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితోపాటు సత్తుపల్లి జడ్పీటీసీ రామారావు , శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, పెనుబల్లి మండలపార్టీ అధ్యక్షులు కానగాల వెంకట్రావు, మోరంపూడి ప్రసాద్, కిష్టారం ఎంపీటీసీ పాలకుర్తి సునీతరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు గుడ్లూరి రవి, జవ్వాజి అప్పారావు, మాచినేని నరేంద్ర, ములకలపాటి విష్ణు, ములకలపాటి రవి, డీసీసీబీ డైరెక్టర్ మోదుగు పుల్లారావు, మోదుగు లక్ష్మీనారాయణ, తాళ్ల రమేష్, నేరేటి సుధాకర్, మారోజు నాగేశ్వరరావు, చాగంటి చిన్న నరసింహారావు, బొలగాని శ్రీను, జలగం సాయి, తదితరులున్నారు.



## బాలికల గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

**కారేపల్లి, ఆగస్ట్26 (మనం న్యూస్)** ;కారేపల్లి శ్రీ కవితా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇల్లందు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశా లలో స్పాట్ అడ్మిషన్ లు జరగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కందాల లిల్లి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వ తేదీ నుంచి31 వ తేదీ వరకు కళాశాలలో అడ్మిషన్ లు నిర్వహించినునట్టు పేర్కొన్నారు. ఎంపీసీ విభాగంలో ఎస్సీ-15, బీసీ-2, ఓసి-1 మైనారిటీ-1 ఎస్టీ-2, బైపీసీ విభాగంలో ఎస్సీ-11, బిసి-5, మైనారిటీ-1 ఎస్టీ-1 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఈ ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రవేశాలు పొందదల్చిన విద్యార్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆయా తేదీలలో కళాశాలలో హాజరుకావాలని కోరారు



## 35 లక్షలతో సీ సీ రోడ్ల నిర్మాణం

**కల్లూరు ఆగస్టు 26(మనం న్యూస్)**: మండల పరిధిలోని కిష్టయ్యబంజరు గ్రామపంచాయతీ నందు వీరబ్రహ్మేంద్ర నగర్ లో సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో సింగరేణి నిధులు 10లక్షలు, ఎస్ డి ఎఫ్ నిధుల 20 లక్షలు ఉపాధి హామీ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో సి సి రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని గ్రామసర్పంచ్ పెద్ధబోయిన ప్రమీలదేవి తెలిపారు.రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో సహకరించి విధులు మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి కంభంపాటి నరసింహచారి, వార్డు సభ్యులు కంభంపాటి పుల్లాచారి, రామడుగు పురుషోత్తమచారి, శిరసాని రాజు, భూక్యా జ్యోతి , శ్రీను, సత్తెనపల్లి శ్రీరాములు, రామడుగు శ్రీనివాసాచారి, విశ్వనాథుని శ్రీనివాస చారి, పోలోజు శ్రీను, ముచ్చర్ల వేణు, సాయి, తరితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ గా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ



**మధిర,ఆగస్ట్26(మనం న్యూస్)**:మధిర తహసిల్దార్ గా వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు.

# అభివృద్ధి పథంలో దమ్మాయిగూడెం

## కోటి 20 లక్షల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు

## గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయం ః సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం, ఆగస్టు 27 (మనం న్యూస్) ః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాయి అని దమ్మాయిగూడెం సర్పంచ్ ఆలస్య నాగేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామపంచాయతీ ఎంతో



అన్నారు. నాకు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉంది కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు ఇంత అభివృద్ధి ఎప్పుడు చూడలేదని రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హయాంలో గ్రామాలు గ్రామంలో రైతు





ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సహకారంతో గ్రామం లో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లు వేశామని ఆయన అన్నారు. ఒక గ్రామ పంచాయతీ నిధుల నుంచి 50 లక్షల వ్యయంతో సిసి రోడ్లు ఎన్ఆర్ఈజీఎస్ గత సంవత్సరం 15 లక్షలు ఈ సంవత్సరం 40 లక్షలు జిడిఎఫ్ ఐదు లక్షలు ఎస్ డి ఎఫ్ 10 లక్షలు రూపాయల వ్యయంతో సిసి రోడ్లు నిర్మించామని వేదికలు వైకుంఠధామం క్రీడా మైదానం పల్లె ప్రకృతి వనం నర్సరీలు క్రిమిటోరియమ్ ఇంటింటికి మరుగుదొడ్లు ఇంకుడు గుంటలు పలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో నిర్మించామని గ్రామ ప్రజల సహకారంతో సుమారు నాలుగున్నర సంవత్సరాలు సర్పంచ్ గా ఎన్నో సేవలు అందించాలని గ్రామ అభివృద్ధి తో పాటు గ్రామ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు.

# బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**కారేపల్లి, ఆగస్ట్26 (మనం న్యూస్)** ;బిజెపి తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్ అన్నారు. శనివారం కారేపల్లిలోని లక్ష్మీనరసింహ గార్డెన్లో పలు పార్టీలకు చెందిన వారు బిజెపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భాను ప్రకాష్ మాట్లాడుతూ మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా కేసీఆర్ ప్రభుత్వం మార్చిందన్నారు. రాష్ట్రంలోని రెండు లక్షల మందికి గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు మంజూరు చేసినా ఆ నిధులను దారి మళ్ళించి కేసీఆర్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేసిందన్నారు. ఒక్క డబుల్ బెడ్ రూమ్ అయినా నిర్మించన గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలో కొల్లలుగా ఉన్నాయని కేసీఆర్ మాయమాటలకు మోసపోయే ప్రజలు లేరన్నారు. తెలంగాణలో రాబోయే బిజెపి ప్రభుత్వమేనని, కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు. సింగరేణి మండలం లో వట్టం నాగేశ్వరరావు, పూనెం శివరాం ఆధ్వర్యంలో సుమారు 300 కుటుంబాలు పార్టీలో చేరడం శుభసూచికమని యువ



నాయకత్వంతో పార్టీని ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఇన్చార్జి కాట్రావత్ మోహన్ నాయక్, బిజెపి మండల అధ్యక్షుడు ధనసరి శ్రీను, ప్రధాన కార్యదర్శి కొండపల్లి ప్రదీప్, జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి నరేష్, మండల ఉపాధ్యక్షుడు ఈసం భాస్కర్, మండల అధికార ప్రతినిధి తురక నారాయణ, భూక్య సుజాత, స్వర్ణపాక జ్యోతి, ఈసాల రాంబాబు, చీమల శ్రీను, మోకాళ్ళ రమేష్, తాళ్లూరి రాంబాబు, తురక అనిల్, గడ్డం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కౌన్సిల్ సభ్యునిగా నామినేషన్ వేసిన కిషన్

**ఖమ్మం, ఆగష్టు 26(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ కు ఈ ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. మెడికల్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ భాగం కిషన్ రావు శనివారం నామినేషన్ దాఖలు చేశారు. 13 మంది సభ్యులుండే రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ కు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. కిషన్ రావు సిద్దార్ధ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. ఖమ్మం మమత కళాశాలలో ఎండి అనస్తీషియా చేశారు. ఖమ్మం మమత జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా పనిచేసిన కిషన్ రావు



ప్రస్తుతం అదే కళాశాలలో ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు. ఐఎంఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కిషన్ రావు విస్తృతంగా హెల్త్ క్యాంపులు, ప్రత్యేకించి వివిధ విభాగాల ప్రత్యేక నిపుణులతో క్యాంపులు నిర్వహించారు. ఆయనను యూనైటెడ్ ప్రోగ్రెసివ్ : ఫోరం, ప్రభుత్వ వైద్యుల సంఘం తానా ఐఎంఏ, ఐఎస్ఎస్ఐ బలపరుస్తున్నాయి.

# కారేపల్లి లో ఈటెల సుడిగాలి పర్యటన

**కారేపల్లి, ఆగస్ట్26 (మనం న్యూస్)** ;హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ శనివారం కారేపల్లి లో సుడిగాలి పర్యటన చేశారు. అమిత్ షా బహిరంగ సభ జన సమీకరణలో భాగంగా ఇల్లందుకు చేరుకున్న ఈటెల కారేపల్లిలో పర్యటించారు. ఈటెల రాజేందర్ కు మండల భాజపా శ్రేణులు, ముదిరాజ్ లు ఘన స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ సమీపంలోని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి, కారేపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కారేపల్లి ప్రధాన గూడలిలో నడుస్తూ ప్రజలకు అవగాహన చేసి, మత్స్యకారులతో మాట్లాడారు.



# కోటి మొక్కల నాటే కార్యక్రమం

**మధిర,ఆగస్ట్ 26(మనం న్యూస్ ):** కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో ఫారెస్ట్ ఆఫీసర్ విజయలక్ష్మితో కలిసి పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీపీ మొండెం లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఒకరోజు కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారుల సహకారంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారమ్మ, ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్, ఈజీఎస్ ఈసీ అరుంధతి, గ్రామ సెక్రెటరీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పద్మశాలి శంఖారావం గోడ పత్రిక ఆవిష్కరణ

## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి

**ఖమ్మం, ఆగష్టు 26(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో శనివారం చలో హైదరాబాద్ పద్మశాలి శంఖారావం గోడ పత్రికను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి ఆవిష్కరించి మాట్లాడారు . సెప్టెంబరు 3న కొండాలక్ష్మణ్ బాపూజి ప్రాంగణం సరూర్ నగర్ హైదరాబాద్ ఇండోర్ స్టేడియం లో మధ్యాహ్నం 12 గం'లకు పద్మశాలి శంఖారావం సభ ప్రారంభమవుతుందని . కావున ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పద్మశాలి కుల బాంధవులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పెండెం జనార్ధన్ , కార్యదర్శి బండారు శ్రీనివాసరావు , పిల్లలమర్రి కొండలరావు , గుడ్ల శీను చందా వీరభద్రం , రచ్చ శ్రీనివాస్ , పారుపల్లి సత్యనారాయణ , పులిపాటి సంపత్ కుమార్ , పెంటి వెంకటేశ్వర్లు , జి.వి.ఆర్ , కురాపాటి సతీష్ , వేణు , వరప్రసాద్ , శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు .



# కొనసాగుతున్న మిషన్ భగీరథ కార్మికుల దీక్షలు

**ఖమ్మం, ఆగష్టు 26(మనం న్యూస్):** మిషన్ భగీరథ కార్మికులు మిషన్ భగీరథ అధికారి ఎస్.ఇ ఆఫీస్ ముందు గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. అధికారులు , ఎల్ అండ్ టి , ఎన్ సి సి కంపెనీల యాజమాన్యం అవలంబిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ కొనసాగుతున్న దీక్షలకు వ్యవసాయ కార్మిక సంఘం సంఘీభావం తెలిపింది. మిషన్ భగీరథ అధికారులు కంపెనీ యాజమాన్యం ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా యాజమాన్యాలు ఆర్థిక దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఇలా చేయడం వల్ల రానున్న రోజుల్లో కార్మికులంతా చైతన్యవై తిరగబడతారని మిషన్ భగీరథ అధికారులు ఇప్పటికైనా మీమొండి వైఖరి వదిలిపెట్టి కార్మికులకు కనీస వేతనం ఇచ్చే విధంగా చూడాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాసరావు , వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ , మిషన్ భగీరథ అధ్యక్షులు అన్నం వెంకయ్య , కార్యదర్శి పాప గంటి రాంబాబు , పల్ల మధుసూదన్ రెడ్డి , అనుబోతు బాలకృష్ణ , గొడ్ల నరసింహారావు , అను మోలు శ్రీనివాసరావు , గుర్రం రాజశేఖర్ రెడ్డి , అంతడుపుల రవి మరియు మొదలగు కార్మికుల పాల్గొన్నారు .



# డాక్టర్ కావ్యచంద్ వైద్య సేవలు భేష్..

**–కావ్య హాస్పిటల్లో అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సి ఇన్ డయాబెటాలజి ఎండోక్రైనలజి సేవలు ప్రారంభం**

**–రెండు నిమిషాల్లోనే వ్యాధి నిర్ధారణ ప్రాథమిక ఫలితాలు**

**– కావ్య హాస్పిటల్లో నూతన పరికరాల ఆవిష్కరణ...**

**– ఎమ్మెల్సీ తాతా మధు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, పారుపల్లి ఉషాకిరణ్, ఇళ్ళందు మున్సిపల్ కమిషనర్ డివి..**



**ఖమ్మం, ఆగష్టు 26(మనం న్యూస్):** పెరుగుతున్న సాంకేతిక రంగాన్ని అందిపుచ్చు కుంటూ... ఖమ్మం జిల్లా కేంద్రంలోని కావ్య హాస్పిటల్లో అత్యాధునిక పరికరాలతో సులభతరమైన వైద్య సేవలను క్షణాల్లో అందించేందుకు అత్యాధునిక పరికరాలతో రోగులకు వైద్యసేవలు అందిస్తూ... తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ వైద్యురాలిగా పలు ప్రశంసలు, అవార్డులు పొందిన ఏకైక మహిళా వైద్యురాలు..డాక్టర్ కావ్యాచంద్ యాలముడి అని, ఆమె వైద్యసేవలు భేష్ అంటూ..ఎంఎల్‌సి, బిఆర్ఎస్ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొనియాడారు. వైద్యరంగంలో ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉంటూనే మెరుగైన వైద్య సేవలను అందిస్తూ.. ఎండోక్రైనాలజి విభాగంలో మంచి పేరు తెచ్చుకున్నారని వారన్నారు.. ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి తన దైనందిత జీవనంలో వత్తిడిలోనూ కాకుండా తగిన ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటిస్తే మేలని డాక్టర్ కావ్యా చంద్ యాలముడి అన్నారు.. ఆరోగ్య పరంగా ఏమైనా సందేహాలు, మధుమేహం పట్ల జాగ్రత్తలు, వాటు ఆహార నియమాలు తదితర అంశాలపై తాను తన హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమే తెలిపారు..తొలుత పలు వైద్య పరికరాలను వారు ప్రారంభించారు.. తొలి వైద్య పరీక్షను ఎంఎల్సి తాతా మధు స్వయంగా చేయించుకున్నారు.. ఈకార్యక్రమంలో కావ్యా హాస్పటల్ చైర్మెన్ రవీందర్ యాలముడి,ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టలనాగేశ్వరరావు.జర్నలిస్ట్ జానిపాషా, ప్రసూన పారుపల్లి, రోజారాణి, రాధాకృష్ణ, పిట్టల శ్రీకాంత్, బీ వెంకటేశ్వర రావ్, రబ్బానీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు..

# యస్.బి.ఐ.టి. కళాశాలలో ఉద్యోగ సంసిద్ధత పై సెమినార్





**ఖమ్మం, ఆగష్టు 26(మనం న్యూస్):** స్థానిక ఖమ్మం నగరంలోని యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగ సంసిద్ధత పై సెమినార్ నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రోజురోజుకి అనేక మార్పులు సంభవిస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు నిరంతరం కొత్త సాంకేతికతను, కొత్త అన్వేషణలతో తమను అన్ని కంపెనీ అవసరాలకు ఎలా మార్చుకోవచ్చునో ఈ సెమినార్ ద్వారా తెలియజేయడం జరిగింది అన్నారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, ఎంప్లాయబిలిటీ స్కిల్డ్, లెర్నింగ్ స్కిల్స్, డెషిషన్ మేకింగ్, అడాప్టింగ్ న్యూ టెక్నాలజీ, స్మార్ట్ లెర్నింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారని తెలిపారు.ఈ కార్యక్రమానికి రైజ్ షార్ప్ సి.ఇ.ఒ. ఈడవాసు సంధాన కర్తగా వ్యవహరించి ఇంజనీరింగ్ విద్యార్థులు తమను తాము కంపెనీ అవసరాలకు అనుగుణంగా ఎలా సిద్ధపడాలో తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే ముందుగా సన్నద్ధం చేసుకోవాలన్నారు. దానికి అనుగుణంగానే జాబ్ రెడినెస్ కార్యక్రమాలు ఉపయోగపడతాయి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు ఏ ఉద్యోగం చేస్తున్నారు. ఎందుకు చేస్తున్నారు. ఎలా చేస్తున్నారు దానిలో మెరుగైన ఫలితాలు సాధించడం ఎలా అనే విషయాలపై పూర్తి అవగాహన కల్పించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి. సుభాష్ చందర్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నామను కలసిన లింగాల కమలరాజ్



**ఖమ్మం, ఆగష్టు 26(మనం బ్యూరో):** ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తన పేరు ఖరారు చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ హైదరాబాద్ లో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామ లింగాల కమలరాజ్ ను సంతోషం తో దగ్గరకు తీసుకొని అభినందించారు. రానున్న ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 స్థానాలు గెలిచి, సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇద్దామని నామ అన్నారు.కేసీఆర్ మూడోసారి సీఎం గా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. తొమ్మిదేళ్లలో జరిగిన అద్భుత ప్రగతే బీఆర్ఎస్ విజయానికి సోపానాలు అవుతాయని పేర్కొన్నారు. మళ్లీ మూడోసారి కేసీఆర్ సీఎం పదవి చేపట్టి, తెలంగాణాను మరింత అభివృద్ధి చేస్తారని, ఇప్పటికే తెలంగాణా అభివృద్ధి లో అన్నింటా నెంబర్ వన్ గా ఉందన్నారు. మట్టిని నమ్ముకున్న రైతన్నకు ఏడాదికి రెండు సార్లు రైతు బంధు అందించడం దేశంలో ఎక్కడా లేదని నామ నాగేశ్వరరావు అన్నారు.

# తెలంగాణ జనసమితి జిల్లా కన్వీనర్గా వర్ధబోయిన బాబు నియామకం



**ఖమ్మం, ఆగష్టు 26(మనం న్యూస్):** తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా కన్వీనర్ గా వర్ధబోయిన బాబు ను రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ప్రకటించారు . ఈ మేరకు తనను జిల్లా కన్వీనర్ గా నియామకం చేసిన ప్రొఫెసర్ కోదండరామ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా టీజేఎస్ కన్వీనర్ బాబు మాట్లాడుతూ 2018 పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వహించినందుకు గాను అలాగే విప్లవ సంఘాల్లో పనిచేసిన అనుభవం ఉండటంవల్ల ఈ అవకాశం దక్కిందని పేర్కొన్నారు . తన పై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు . అందరితో కలివిడిగా ఉండి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానన్నారు .

# అధికారమే పరమావధిగా కృషి చేయాలి

## మెనార్టీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హుసేన్



**ఖమ్మం, ఆగష్టు 26(మనం న్యూస్):** అధికారమే లక్ష్యంగా ప్రతి మైనార్టీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యకలు సయ్యద్ ముజాహిధ్ హుస్సేన్ కోరారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ కార్యాచరణ,ఆఖి,ఆఒ్క ప్రభుత్వాలపై ఛార్జ్ షీట్, పోస్ట్ కార్డ్ ఉద్యమం ద్వారా ప్రతి గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా మైనారిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మహ్మద్ అస్గర్, మండల అధ్యక్షులు బాషా, మస్తాన్, గూడ్ సాహెబ్, ఇబ్రాహీం, ఇస్మాయిల్, జాని పాష, ఫయాజ్, ముజాహిద్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

## ఆవిష్కరించిన సి .టి .సి ప్రిన్సిపల్ సుభాష్ చంద్ర బోస్



**ఖమ్మం, ఆగష్టు 26(మనం న్యూస్) :** అక్టోబర్ 6, 7, 8 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో గల సర్దార్ పటేల్ స్టేడియంలో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ డే నైట్ పోటీలు తాళ్లూరి సుహాన్ మెమోరియల్ ట్రస్ట్ టోర్నమెంట్ పెరుతో నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం సి .టి. సి ప్రిన్సిపల్ సుభాష్ చంద్రబోస్ ను కలసి వారి చేతుల మీదుగా టోర్నమెంట్ పోస్టర్ని ఆవిష్కరించారు... అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు రాష్ట్రస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం శుభ పరిమాణం అని, ఈ సందర్భంగా నిర్వాహకుడు దిలీప్ చౌదరిని అభినందించాడు.ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది పొట్ల శ్రీకాంత్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ పసుపులేటి శ్రీనివాస్, బిజెపి లీగల్ సెల్ నాయకులు వెంకట్ గుప్తా, ఏక్కిరాల రాంబాబు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ నాయకుడు వడ్లముడికి మాతృవియోగం



**నేలకొండపలి, ఆగష్టు 26 (మనం న్యూస్) :** మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామ మహాజన సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు (సూర్య దినపత్రిక విలేకరి) వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగకు శనివారం మాతృవియోగం కలిగింది. వెంకటేశ్వర్లు మాతృమూర్తి వడ్లమూడి తిరుపమ్మ(96) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమెకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ కమిటీల నాయకులు తిరుపమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు పగిడికత్తుల వీదయ్య మాదిగ, తోళ్ళ వెంకన్న మాదిగ, రాజేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూర నాగరాజు, ఎంఎల్ పార్టీ సీనియర్ నాయకులు సివై పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు వడ్లమూడి ప్రసాదు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొలకపొంగు శ్రీను మాదిగ, గిరి వీరస్వామి, కొండమీది వెంకన్న, గ్రామ అధ్యక్షులు వడ్లమూడి శ్రీను మాదిగ తదితరులు ఉన్నారు.

## సాదాసీదాగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

### అధికారులు తీరుపై అధికార పార్టీ సర్పంచుల అసహనం

**నేలకొండపల్లి, ఆగష్టు 26(మనం న్యూస్)ః** నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. మండల వ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆసక్తి కొరవడిందనడానికి సర్వసభ్య సమావేశం సాక్ష్యంగా నిలిచింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్షించి గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో సమావేశం వెలవెలబోయింది. సమావేశానికి హాజరైన కొద్దిమంది ప్రజాప్రతినిధుల్లో అధికార పార్టీకి చెందిన సర్పంచులు అధికారులు తీరుపై తమ అసంతృప్తిని అసహనాన్ని వ్యక్తం చేశారు. గ్రామాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బిల్లులు ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వం చెల్లించకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించనప్పుడు సమావేశాలు ఎందుకంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం అప్పుల పాలు కావాల్సిన దౌర్భాగ్య స్థితి ఏర్పడిందని రాజేశ్వరపురం సర్పంచ్ దండా పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లులు రాక కొత్త పనులను చేయలేక గ్రామాలలో ప్రజలకు సమాధానం చెప్పలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటు చేసి ఏడాది గడిచిన నేటికీ అధికారులు బిల్లులు చెల్లించలేదని ముఠాపురం సర్పంచ్ బానోత్ రాంబాయ్ మండిపడ్డారు. గ్రామ సమస్యలపై అధికారులను అడిగితే పరిష్కరించకపోగా కక్షపూరితంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కనీసం కరెంటు పోల్స్, ఎర్త్ వైర్లు అడిగిన అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. పాఠశాలలో స్వీపర్లను ఏర్పాటు చేసుకోమని చెప్పి అధికారులు పంచాయతీలకు నిధులు



ఇవ్వకపోవడంతో వారికి జీతాలు ఇవ్వలేక సమాధానం చెప్పుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నామని రాజేశ్వరపురం సర్పంచ్ దండా పుల్లయ్య అన్నారు. ఇకనుండి మండల పరిషత్ వారే స్వీపర్లకు జీతాలు చెల్లించే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని వాటిని నివారించాల్సిన అధికారులు కుక్కలు కరిస్తే వెంటనే స్పందించి ఇంజక్షన్లు వేస్తున్నామని లెక్కలు చెప్పడం ఏంటని అమ్మగూడెం సర్పంచ్ గండు సతీష్ ప్రశ్నించారు. మండలంలోని చెరువుమాదారం చెరువు నుండి అక్రమంగా రాత్రి వేళల్లో షట్టర్లు ఎత్తి కాలువల ద్వారా నీటిని తరలిస్తుంటే ఎన్ఎస్పీ అధికారులు ఏం చేస్తున్నారంటూ మండల పరిషత్ వైస్ ఎంపీపీ పతానపు నాగేశ్వరరావు ప్రశ్నించారు. అనంతరం ఎంపీడీవో కె జమలారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో ఎటువంటి జాప్యం చేయడం లేదని పనులు చేసిన వెంటనే బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ రాకముందే గ్రామాల్లో ప్రజాప్రతినిధులు చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తే బిల్లుల చెల్లింపులు వెంటనే జరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తహసిల్దార్ శ్వేత, ఎంపీఓ శివ, ఎంఈఓ కే రాములు, మండల పశు వైద్యాధికారి డాక్టర్ సంజయ్ రెడ్డి, రాజేశ్వరపురం విద్యుత్ శాఖ ఏఈ బాలాజీ, ఐకెపి ఎపిఎం అశోకరాణి, ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నా ప్రయాణం పూర్తయింది..

### – మీ హృదయాల్లో మంచి మార్కులు వేసే ఉంటారని అనుకుంటున్నా
### – ప్రతి ఒక్కరూ కెసిఆర్ నిర్ణయంకు అనుగుణంగా పనిచేయాలి
### – మెగా హరితహారంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**కారేపల్లి, ఆగస్టు 26 (మనం న్యూస్)** ;పోలీస్ గా కారేపల్లిలోనే పదవి విరమణ చేశానని, ఎమ్మెల్యేగా సైతం ప్రజాసేవలో నా ప్రయాణం పూర్తయిందని వైరా శాసనసభ్యులు నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం కారేపల్లి లోని ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వైరా అసెంబ్లీ సీటు కేటాయింపు జరిగిన తర్వాత మొట్టమొదటిసారి మండలానికి వచ్చిన ఎమ్మెల్యే రాములు నాయక్ పార్టీ శ్రేణులు డప్పులతో ఘన స్వాగతం పలికారు. ప్రధాన రహదారి నుండి పాఠశాల వరకు విద్యార్థులు ఇరువైపులా పూలు చల్లుతూ చప్పట్లతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో మాట్లాడారు.





ఇక్కడ నాటిన ప్రతి మొక్క బతికే విధంగా చర్యలు తీసుకోవాలని అప్పుడే పాఠశాలకు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని అన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు పెద్ద బోయిన ఉమాశంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కారేపల్లి లోనే ఎస్ఐగా పదవి విరమణ చేసి స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికలలో నిలబడిన నాకు కారేపల్లి మండలం అక్కున చేర్చుకొని అసెంబ్లీలో అడుగుపెట్టడంలో కీలకపాత్ర పోషించిందని అన్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అనేక సందర్భాల్లో కొంతమంది పైన ఆగ్రహం వ్యక్తం చేసిన అది ప్రేమతో కూడిన ఆగ్రహమేనన్నారు. నేను చేసిన సేవకు మీ హృదయాల్లో మంచి మార్కులు వేసే ఉంటారని అనుకుంటున్నాను అని, ఏ విధమైన పొరపాటు జరిగిన మన్నించాలని కోరారు. రాబోయే నాలుగు నెలల వ్యవధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి కంకణబద్ధులై ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. కలిసిమెలిసి పనిచేసి మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ను తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని సాధింపు చర్యలకు ఎవరు పాల్పడవద్దని కోరారు. ఇంతకుముందు పార్టీ కార్యాలయంలో మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన ఐనాల సౌగంధి

### – గురుకులం నుండి నేరుగా మెడికల్ కళాశాలకు.
### – మమత మెడికల్ కళాశాలలో ప్రవేశం




**వైరా రూరల్, ఆగష్టు 26(మనం న్యూస్) ః** వైరా మండలం కనకగిరి సిరిపురం గ్రామానికి చెందిన ఐనాల సైదులు జానకి ల కూతురు సౌగంధి యశస్విని ఎంబిబిఎస్ సాధించి అందరికి ఆదర్శంగా నిలిచింది. 10వ తరగతి వరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం,బెల్లంపల్లి లో చదివింది.అనంతరం ఇంటర్మీడియట్ రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి బాలికల గురుకుల సి ఓ ఈ లో ఇంటర్మీడియట్ చదివి 2023 నీట్ పరీక్ష రాసి ఎంబీబీ యస్ సాధించింది. ప్రభుత్వ గురుకులంలో చదివిన సౌగంధి తొలిప్రయత్నంలోనే నీట్ లో జాతీయ స్థాయి లో ఉత్తమ ర్యాంకు సాధించడం విశేషం. సౌగంధి యశస్విని తండ్రి బెల్లంపల్లి బాలుర గురుకుల సి ఓ ఈ లో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి లిస్టులో ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో గవర్నమెంట్ సిటు (ఏ .క్యాటగిరి) సాధించింది. శనివారం కుటుంబ సభ్యులతో కలిసి కళాశాలలో రిపోర్ట్ చేసింది. ఈ సందర్భంగా సౌగంధి కి తాతయ్య, నాయనమ్మలు ఐనాల వెంకటేశ్వర్లు, ముత్యాలి మిఠాయిలు తినిపించి తమ ఆనందం పంచుకున్నారు. తమ కుటుంబంలో డాక్టర్ సిటు సాధించిన తొలి వ్యక్తిగా రాబోయే తరాల వారికి ఆర్శంగా నిలవడం ఆనందంగా ఉందని తల్లిదండ్రులు చెప్పారు.

## బత్తులపల్లిలో జడ్పీ నిధులతో డ్రైనేజీ నిర్మాణం



**కల్లూరు, ఆగస్టు 26 (మనం న్యూస్):** మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామపంచాయతీ నందు జడ్పీటిసి సహకారంతో జడ్పీ నిధులతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ శీలం సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొర్ర కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక జడ్పీటిసి కట్టా అజయ్ కుమార్ చొరవతో బత్తులపల్లి లోని 2 లక్షల 50 వేలు రూపాయలతో 80 మీటర్ల పొడవు గల డ్రైనేజీ నిర్మాణం చేప్పట్టేందుకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఎప్పుడూ బురదమయంగా ఉండే డ్రైనేజీ కష్టాలు తీరుతున్నట్లు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేయించినందుకు జడ్పీటిసి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్ర కృష్ణ, తల్లపురెడ్డి అన్విరెడ్డి, కొర్ర రామయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో కోటి మొక్కల కార్యక్రమం

### – హాజరైన ఏపిడి శ్రీదేవి



**ఏన్కూరు, ఆగస్టు 26(మనం న్యూస్):** స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి, కోటి మొక్కలు నాటాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక సిఎల్ఆర్సి భవన ఆవరణంలో మండల ఎంపీపీ ఆరేం వరలక్ష్మి, జడ్పీటిసి బాదావత్ బుజ్జి కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏపీడి శ్రీదేవి హాజరై, హరితహారం కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మేడ ధర్మారావు, ఏపీవో సిహెచ్. సూరయ్య, సీనియర్ అసిస్టెంట్ రమేష్, సీసీలు వెంకట్, ఉమ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్ అసిస్టెంట్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## గోకవరం ప్రభుత్వ పాఠశాలలో కోటి వృక్షార్చన



**కల్లూరు, ఆగస్టు 26(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి వృక్షార్చన చేపట్టి భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆదేశిస్తూ ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో ప్రతి గ్రామపంచాయతీ నందు మొక్కలు నాటే కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ క్రమంలో గోకవరం పంచాయతీ నందు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు అమర్లపూడి చక్రవర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మొక్కల పెంపకం ఆవశ్యకతను పిల్లలకు వివరించారు. ˂ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఆర్ సామేలు, శంకర్, రాము, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే పోరాటాలు చేసిన కుటుంబం మాది

## పాలకుర్తికి అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా..!

## టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి



**తొర్రూరు, ఆగస్టు 26 (మనం న్యూస్) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నాటినుండి నేటి వరకు ప్రజల సమస్యల పరిష్కారం కోసమే కృషి చేసిన కుటుంబం మాది అని, ఈసారి పాలకుర్తి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ డాక్టర్ యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. విలేకరులతో యర్రంరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలైన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కృషి చేసిన కుటుంబం మాదని.. ఇన్ని రోజులు అమెరికాలో వైద్య విభాగంలో సైంటిస్ట్ గా సేవలందించడం జరిగిందని,, ఇప్పుడు మాతృదేశం రుణం తీర్చుకోవాలని సదుద్దేశంతో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యునిగా అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకోవడం జరిగిందని పార్టీ అధినాయకత్వంతో పాటు పాలకుర్తి ప్రజల ఆశీస్సులు కూడా నాపై ఉండాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యుని గా కాంగ్రెస్ పార్టీ నుండి అవకాశం ఇవ్వాలని ఐదుగురు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అయిదుగురిలో ఎవరికి అవకాశం ఇచ్చినా కూడా అందరం సమిష్టిగా టీపీసీసీ తెలంగాణ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సారధ్యంలో ఆ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. నాకు తెలిసిన సమాచారం మేరకు ఐదుగురిలో ఒకరికి స్థానికత సమస్య ఉండడంతో టికెట్ నాకు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఉద్యమాలు చేసిన కుటుంబం నుంచి వచ్చిన కాబట్టే ప్రజల కష్టసుఖాలు ఏమిటో నాకు తెలుసని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకెళ్తానని అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు అని అధికారంలోకి రెండుసార్లు వచ్చి ఇచ్చిన హామీలు దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటింటికి ప్రభుత్వ ఉద్యోగం, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళిత బంధు, కులాలు, మతాలు అంటూ విడదీస్తూ కుల బంధులు, వర్గ బందుల పేరుతో ఇచ్చిన హామీని ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని అన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. ప్రజలు గుర్తించి రాబోయే ఎన్నికలలో ఈసారి కాంగ్రెస్ పార్టీకి ప్రజలే పట్టం కడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగైతుందని తెలిసినా కూడా ఆనాటి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని సదుద్దేశంతోనే తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కే చెందుతుందని, భారతదేశా కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం సోనియాగాంధీ కుటుంబం అని కొనియాడారు.

# కాంగ్రెస్ తొర్రూర్ మండల విస్తృత స్థాయి సమావేశం

## – హాజరైన ఝాన్సీ రెడ్డి




**తొర్రూర్, ఆగస్టు 26 (మనం న్యూస్):** శనివారం తొర్రూరు మండల కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ మండల విస్తృతస్థాయి సమావేశానికి బయలుదేరిన ఝాన్సీ రెడ్డి భారీ బైక్ ర్యాలీతో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. తదుపరి సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం మాత్రం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందడం దయాకర్ రావు ఎంత మాత్రం ఇష్టం లేదని, ఎవరైనా సేవా కార్యక్రమాలు చేసినా కూడా చూసి ఓర్వలేని వ్యక్తి అని విమర్శించారు. పాలకుర్తి నియోకవర్గ ప్రజలను తన మాయ మాటలతో మభ్యపెడుతూ నయవంచనకుగురి చేస్తున్నారని ఆరోపించారు. తొర్రూరు మండల కేంద్రం లో డ్రైనేజీ వ్యవస్థ సరిగాలేదని, మండల కేంద్రంలో ఉన్న పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తానని చెప్పి ఏళ్లు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడ ఉన్నట్లుగానే అక్కడ పరిస్థితి ఉందని తెలిపారు.తొర్రూరు మండలంలోని గుర్తూరులో తమ 70 ఎకరాల భూమి లో నిరుద్యోగ యువత యువకులు తమలోని నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు గాను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు అనాధ ఆశ్రమాన్ని ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. దయాకర్ రావుకు నియోజకవర్గ యువతీ యువకుల భవిష్యత్తు పట్ల శ్రద్ధ ఉంటే తన భూమి పక్కనే ఉన్న రెండు వందల ఎకరాల భూమి నుంచి కనీసం ఏడు ఎకరాల భూమి అయినా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు దానం చేయాలంటూ సవాల్ విసిరారు. ప్రజలందరూ కూడా కుట్టుమిషన్లకు చీరలకు తమ పిల్లల భవిష్యత్తును తాకట్టు పెట్టొద్దని , వారు ఉద్యోగం చేస్తూ సంపాదిస్తూ ఉంటే అలాంటి కుట్టుమిషన్లు చీరలు పదుల సంఖ్యలో కొనుక్కోవచ్చని తెలిపారు. నియోజకవర్గానికి తాను సేవ చేయడానికి వచ్చానని తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని వివరించారు. తొర్రూరు మండల అధ్యక్షుడు జక్కుల రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టీపీసీసి సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్ ,మాజీ పీసీసీ సభ్యులు నిరంజన్ రెడ్డి ,టౌన్ ప్రెసిడెంట్ సోమ రాజశేఖర్ , భూసాని రాము తూణం రోజా కౌన్సిలర్లు, అచ్చిరెడ్డి సుంచు సంతోష్ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,యువజన కాంగ్రెస్, మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బుధన్ మురుము ను సన్మానించిన బిజెపి నాయకులు



**దంతాలపల్లి, ఆగస్టు26 (మనం న్యూస్) :** ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ నియోజకవర్గానికి ఒరిస్సా రాష్ట్రం సరస్కాన నియోజకవర్గం నుండి డోర్నకల్ నియోజకవర్గానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బుధన్ మురుమును బిజెపి ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్, బిజెపి దళిత మూర్చ దంతాలపల్లి మండల అధ్యక్షులు తూర్పాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# అనుమానిత తట్టు వ్యాధిగ్రస్తుడి, నమూనా సేకరణ..

## –డాక్టర్ చైతన్య,సి హెచ్ఓ బోడ బాలాజీ



**దంతాలపల్లి, ఆగస్టు26(మనం న్యూస్):** ప్రాధమిక ఆరోగ్యకేంద్రం అద్వర్యం లో రామంజపురం గ్రామం లో ధర్మారపు సాయి కార్తీక్ తండ్రి నాగయ్య( సస్పెక్టెడ్ మీజిల్స్ )అనుమానిత తట్టువ్యాధి రోగిని ఎంజీఎం ఆసుపత్రిలో కొద్దిరోజుల క్రితం నమోదు చేయడం జరిగినదిని దంతాలపల్లి,డాక్టర్ చైతన్య,సి హెచ్ఓ బాలాజీ తెలియ జేశారూ,శనివారం మరల ఒకసారి ఇటిదగ్గరికి వచ్చిన బాలుడి దగ్గరికి వెళ్లి సిరశాంపిల్,త్రోట్ స్వాబ్ శాంపిల్స్ తీసుకోవడం జరిగినది మరియు కేసు హిస్టరీ తెలుసుకొని పై అధికారులకు కేసు హిస్టరీ రిపోరట్స్ మరియు శాంపిల్స్ వరంగల్ ల్యాబ్ కు పంపడం జరిగినదిని తెలియజేసారు ఈ కార్యక్రమంలో పెద్ద ముప్పారం పీహెచ్ సీ సెంటర్ డాక్టర్ వాణి, డాక్టర్ నిఖిల్ మరియు, ఎస్ ఎన్ స్వప్న రాణి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు చలపతిరావు ఆశ కవిత పాల్గొన్నారు

# కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

## 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వేర్పుల మహేష్



**తొర్రూరు ఆగస్టు 26 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వేర్పుల మహేష్ పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ద్విచక్ర వాహన ర్యాలీలో భాగంగా కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆరవ వార్డులోని అంబేద్కర్ విగ్రహానికి ఆరో వార్డు ఇన్చార్జి వేల్పుల మహేష్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం బైక్ ర్యాలీని ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఆరోవ వార్డులో పార్టీని బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 6 వ నాయకులు మంగళపల్లి యాకయ్య, డాక్టర్ యాకన్న, ప్రతాప్, వెంకన్న, రవి, సదిన్, దర్గయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి వృక్షార్చన కార్యక్రమంలో ఎంపీపీ



**మరిపెడ, ఆగస్టు 26(మనం న్యూస్):** స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మరిపెడ మండలం గిరిపురం గ్రామంలో ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి ప్రత్యేక అధికారి సుధాకర్,ఎంపీడీవో కేలోతు ధన్సింగ్ ఏపీవో మంగమ్మ, బిఆర్ఎస్ నాయకులు శాస్త్రి,గ్రామ సర్పంచ్ జనార్ధన్, ఉప సర్పంచ్ సుమలత సురేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంధు దేశానికే ఆదర్శం

## ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు

**మరిపెడ, ఆగస్టు 26(మనం న్యూస్):** బీసీ కేటగిరీలో ఆర్థికంగా వెనుకబడిన కులవృత్తుల వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకం దేశానికే ఆదర్శమని మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు అన్నారు. శనివారం ఆమె మరిపెడ మండలంలోని వీరారం గ్రామానికి చెందిన మునేశ్ కు ప్రభుత్వం మంజూరు చేసిన బీసీ బంధు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపిడివో ధన్ సింగ్, సూపరింటెండెంట్ శేష శైనం తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు పథకం ఎంపిక కోసం సన్నాహక సమావేశం

**కురవి, ఆగస్టు 26 (మనం న్యూస్) :** కురవి మండలం కొత్తూరు సి గ్రామంలో దళిత బంధు పథకం ఎంపిక కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య,యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, గుండ్రాతి మడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య,ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి,పార్టీ అధ్యక్షుడు ఉపేందర్,నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి

**తొర్రూర్, ఆగస్టు 26( మనం న్యూస్):** హరితహారం లో భాగంగా చేపట్టిన కోటి వృక్షార్చన కార్యక్రమం అద్భుతమైనదని జెడ్పీటీసీ శ్రీనివాస్ అన్నారు.హరితహారం వల్లే వాతావరణ సమతుల్యం ఏర్పడిందని, సకాలంలో వర్షాలు పడుతూ ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉన్నాయని అన్నారు. తెలంగాణకు ముందు చుక్క నీరు లేని పరిస్థితుల నుంచి నీరు ఇక చాలు అనే దాకా వచ్చిందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సింగారపు కుమార్, సర్పంచ్ వల్లపు శోభ, ఎంపిఇఓ గౌస్, ఉపాధి హామీ పథకం ఏపిఓ పార్థ సారథి, ఈజీఎస్ సిబ్బంది, వార్డు సభ్యులు శివరాత్రి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన సర్పంచ్ రావుల విజిత

**కేసముద్రం, ఆగస్టు 26(మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టినకోటి వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా తాళ్ల పూసపల్లి గ్రామంలో సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి మొక్కలు నాటారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రజలు అందరూ పాల్గొని గ్రామంలోని పచ్చదనం కాపాడుకుని, చెట్లను పెంచి ప్రకృతిని కాపాడావలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దర్గయ్య, ఫీల్ అసిస్టెంట్ గోడిసెల అనిల్, అంగన్వాడి టీచర్లు,వివోలు, పాల్గొన్నారు.





# రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమే

## కర్ణాటక ఎమ్మెల్యే మహేష్ తెంగినకై

**పెద్దవంగర, ఆగష్టు 26(మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీయే అధికారం చేపట్టబోతుందని కర్ణాటక రాష్ట్ర హుబ్లీ సెంట్రల్ శాసనసభ్యుడు మహేష్ తెంగినకై, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, అన్నారు. శనివారం పెద్దవంగర మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంనందు ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కర్ణాటక ఎమ్మెల్యే తెంగినకై, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకారం ఎంతో ఉందన్నారు. కేంద్ర నిధులు వాడుకుంటున్నారు కానీ కేంద్రం పేరు చెప్పకుండా తెలంగాణ నిధులు అని చెప్పుకోవడానికి ఈ ప్రభుత్వానికి కొంచమైనా బుద్ది ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం పీఎం కిసాన్ పథకం కింద ఒక రైతుకు 6 వేల రూపాయలు అందిస్తున్న ఘనత బీజేపీదేనన్నారు. మంత్రి దయాకర్ రావుకు ప్రతి పథకంలోనూ కమీషన్ కావాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఈసారి దయాకర్ రావుకు ఓటమి తప్పదని , బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు గౌడ్,ఎంపీటీసీ సభ్యురాలు సాయిని ఝాన్సీరవి, శ్రీమాన్,తలారి సోమయ్య, జలగం ఆనంద్, ఉడుత శ్యామ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్వీప్ కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలి : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ఆగస్టు, 26(మనం ప్రతినిధి):** స్వీప్ కార్యక్రమాలు ఓటు హక్కు విశిష్టతను తెలిపేలా ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఓటుహక్కుపై అవగాహన పొందేందుకు , అధికంగా యువత ఓటు నమోదుకు చేపట్ట వలసిన స్వీప్ కార్యక్రమాలపై ఎన్నికల విభాగపు అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....హై స్కూల్స్, జూనియర్ కళాశాలలను ప్రధానంగా తీసుకోవాలని, లిటరసీ క్లబ్ లు ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలలో ఆసక్తి కనబరిచిన వారిని గుర్తించి ఆర్గనైజర్స్ గా నియమించుకోవాలన్నారు.విస్తృతంగాసమావేశాలు ఏర్పాటు చేసి డిబేట్ క్యాంపటిషన్స్, వ్యాస రచన వంటి పోటీలు నిర్వహించాలన్నారు.స్వీప్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసే సమావేశాలకు బ్రాండ్ అంబాసిడర్ లను ఆహ్వానిస్తున్నందున సుమారు వెయ్యి మంది పైగా హాజరు అయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. వీడియో, ఫోటోలు తీయించి డాక్యుమెంటరీ చేయించి ప్రచారానికి వినియోగించాలన్నారు.ప్రధానంగా జాతీయ క్రీడా దినోత్సవం వంటి కార్యక్రమంలో పి.ఈ.టి. లు పాల్గొంటున్నందున జిల్లా యువజన, క్రీడల అధికారి సహకారంతో 18 సంవత్సరం లు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.సెప్టెంబర్,5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తారని ఈ సందర్భంగా సభను వినియోగించుకొని స్వీప్ కార్యకలాపాల గురించి తెలియజేయాలన్నారు.సెప్టెంబర్ 23వ తేదీన జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో చెవిటి, మూగ దివ్యంగులతో వినూత్నంగా కార్యక్రమం చేపట్టి ఓటుహక్కు విశిష్టత తెలియజేస్తూ స్వీప్ కార్యకలాపాలను విస్తృత పరచాలన్నారు.ప్రతి విద్యా సంస్థకు ఒకరోజు కేటాయించి ఓటు హక్కు కొరకు ఫారం 6, 7, 8 లపై అవగాహన పరచాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో అత్యధికంగా యువత పాల్గొనే విధంగా టి.ఎస్.ఎస్. కళాకారులతో కార్యక్రమాలను చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ (ఈ.ఆర్.ఓ.)లు స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, తహసీల్దార్ (ఏ. ఈ.ఆర్.ఓ) లు పాల్గొన్నారు.



**ఓటరు నమోదుకు, మార్పులు, చేర్పులకు ప్రత్యేక క్యాంపులు**

కొత్తగా ఓటరు నమోదు ,ఓటరు జాబితాలోమార్పులు ,చేర్పులు,ఓటరు జాబితాను సరి చూసుకోవడం వంటివి చేపట్టేందుకు ఆగస్టు 27 ,సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.శశాంక నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు,ముఖ్యంగా ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ,18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ,అదేవిధంగా ఎవరైనా చిరునామా మార్పు, పేర్లలో తప్పు ఉన్నట్లయితే సరి చేసుకోవాలని ఆయన కోరారు. బి ఎల్ ఓ లు ఓటరు జాబితాను సిద్ధంగా ఉంచుకొని వారి పోలింగ్ కేంద్రంలో అన్ని ఫారాలతో సిద్ధంగా ఉంటారని, ఓటర్లు ఓటర్ జాబితాలో వారి పేర్లు ఉన్నది లేనిది చూసుకోవాలని ,అలాగే పేర్లలో తప్పులు ఉన్నట్లైతే ,ఇంకేమైనా పొరపాట్లు ఉంటే సరి చేసుకోవడానికి ఇది మంచి అవకాశం అని ఆయన తెలిపారు. చనిపోయిన ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించేందుకు బిఎల్ఓ లు తప్పనిసరిగా మరణ ధ్రువీకరణ పత్రాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని, ఇందుకుగాను మున్సిపల్ కమిషనర్లు ,పంచాయతీ కార్యదర్శులు మరణ ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల జాబితా ప్రదర్శన : కలెక్టర్**

ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శింప చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు.శనివారం ఐడివో సిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ల జాబితా సవరింపులపై హైదరాబాదు నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ప్రత్యేక క్యాంపులు నిర్వహణ చేపట్టామన్నారు ఆగస్టు 26, 27 తేదీలలో సెప్టెంబర్ 2, 3 తేదీలలో జిల్లాలోని రెండు నియోజకవర్గాలైన మహబూబాబాద్ డోర్నకల్ లలోని పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓ లతో ఉదయం 10 గంటల నుండి ఓటర్ జాబితా సవరణలపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో సుమారు 835 ఓట్లకు సంబంధించి 250 ఇంటింటి సర్వే చేపడుతున్నామన్నారు.80 సంవత్సరములు పైబడిన వారిని కూడా గుర్తిస్తున్నామని ఓటర్ల జాబితాలో ఎక్కువగా చేర్పులకే ప్రాధాన్యత ఇస్తూ సవరణలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ డేవిడ్, స్వీప్ నోడల్ సన్యాసయ్య, మహబూబాబాద్ ,డోర్నకల్ ఆర్ డి వో లు అలివేలు నరసింహారావు తాసిల్దార్లు ఎన్నికల సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రికరణతో వ్యవసాయంలో లాభాలు : ఏఓ

**కేసముద్రం, ఆగస్టు 26 (మనం న్యూస్):** మండల వ్యవసాయ అధికారి కేసముద్రం, బి వెంకన్న డ్రోను స్ప్రేయర్ ద్వారా వరిలో పిచికారి చేస్తున్న రైతు లక్కాకుల సత్యనారాయణ పంట క్షేత్రమును శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ టెక్నాలజీ పెరిగిన నేపథ్యంలో రైతులు పురాతన పద్ధతులను కాకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి డ్రోను ద్వారా పిచికారి చేసినట్లయితే సమయం ఆదాముతుందని అదేవిధంగా రైతుకు పిచికారి చేసే శ్రమ తగ్గుతుందని, పిచికారికి వాడే నీటి వినియోగం మరియు శ్రమ తగ్గుతుందని వారు వివరించారు. డోను ద్వారా 10 నిమిషాలలో ఒక ఎకరంకు పిచికారి చేయవచ్చని అదేవిధంగా 9 లీటర్ల మందు ద్రావణం 1ఎకరానికి సరిపోతుందని వారు వివరించారు, డ్రోన్ ద్వారా పిచికారి చేసినప్పుడు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు వివరించారు. డ్రోన్ అనే పిచికారి పరికరము బ్యాటరీ ద్వారా పనిచేస్తుందని అదేవిధంగా చార్జింగ్ చేయడానికి బ్యాటరీ కి విద్యుత్ అందుబాటులో ఉంటే ఒక రోజులో 15 నుంచి 20 ఎకరాల వరకు పిచికారి చేయవచ్చని,వారు వివరించారు. అనంతరం కేసముద్రం గ్రామానికి చెందిన కమటం శ్రీరంగం సాగుచేసిన నాటు వేయకుండా, నేరుగా వరి విత్తనం వెదజల్లి పంట సాగుచేసిన వరి పంట క్షేత్రాన్ని సందర్శించినారు. అదేవిధంగా నేరుగా వెదజల్లిన పొలంలో రైతు కలుపు తీయడం కోసం ఏర్పాటు చేసిన గొర్రు ద్వారా పొలంలో సాధారణ పద్ధతి ద్వారా సాలు ఇరువాలు తిప్పించడం జరిగింది దానిద్వారా కలిగే ప్రయోజనాల గురించి రైతుకు వివరించారు. అదేవిధంగా నేరుగా వెదజల్లిన వరి పొలంలో, పిచికారి చేయవలసిన కలుపు మందుల గురించి రైతుకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. నేరుగా విత్తనాన్ని వెలగడం వలన రైతులు నారు పోసే సమయం ఆదా అవతుందరిన, కూలీల ఖర్చును మిగులుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంట సాగు చేసిన రైతులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

